షణ్ముఖ SHANMUKHAVELUGU APTEL/2023/89152

# వెలుగు

ప్రతి వార్త వెలుగు వైపు తెలుగు దినపత్రిక

సంపుటి : 1 సంచిక : 345 ఎడిటర్ & పబ్లిషర్ : ఓబులశెట్టి రాధాకృష్ణ దాస్ ఆదివారం 3 నవంబర్ 2024 పేజీలు 8 : వెల 5/- ఒంగోలు

VOLUME : 01 ISSUE : 345 EDITOR & PUBLISHER : OBULASETTY RADHAKRISHNA DASS PUBLISHED : ONGOLE Sunday 2 Novmbar 2024 PAGES : 8 PRICE : 5/-

## హిందూ కెనడియన్లు రాజకీయాల్లో భాగస్వామ్యం కావాలి

- కెనడా పార్లమెంట్ వెలుపల 'ఓం' జెండాను ఎగురవేసిన భారత సంతతి ఎంపీ
- హిందూ హెరిటేజ్ మాసం నేపథ్యంలో హిందూ జెండా ఎగురవేసిన చంద్ర ఆర్య
- కెనడా రాజకీయ రంగంలో మన ప్రాతినిధ్యం చెప్పుకోదగినంతగా లేదు.
- కెనడాలో విద్యావంతులైన, విజయవంతమైన కమ్యూనిటీల్లో మనదీ ఒకటి అన్న ఎంపీ



## ఉగ్రవాదుల ఏరివేత ఆపరేషన్

- అనంతనాగ్ ఎన్‌కౌంటర్‌లో ఇద్దరు ఉగ్రవాదుల కాల్చివేత
- ఆర్మీ జవాన్ హిలాల్ అహ్మద్ భట్ హత్య ఘటనలో ఈ ఇద్దరు ఉగ్రవాదులకు ప్రమేయం ఉన్నట్టు గుర్తింపు
- భట్ గత అక్టోబర్ మొదటి వారంలో అపహరణకు గురయ్యారు
- ఉగ్రవాదుల కదలికలపై సమాచారం అందడంతో బలగాలు గాలింపు ముమ్మరం






## ఏపీలో త్వరలో ఎన్నికలు

- రాష్ట్ర విద్యుత్తు శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ కీలక ప్రకటన
- ఎన్నికల సన్నద్ధతపై సమావేశంలో చర్చించాం
- కూటమి ప్రభుత్వం ఎన్నికల హామీల అమలు దిశగా ముందుకెళ్తోంది
- తమ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలను ఎలా ప్రజల్లోకి తీసుకెళ్లాలనేదానిపై చర్చించాం


# ప్రజాధనం దుర్వినియోగం

- పేదల పేరు చెప్పి.. జగన్ విలాస్ ప్యాలెస్
- ఇలాంటిది దేశంలో ఎక్కడా చూడలేదు
- రుషికొండ ప్యాలెస్‌ను ప్రజలకు చూపిస్తాం
- అందులో నిజాలు బయటపెట్టే ప్రయత్నం చేసిన మీడియాపై పెట్టిన కేసులు ఎత్తివేస్తాం
- నేను చాలా దేశాలు తిరిగాను కానీ ఇంత లగ్జరీ చూడలేదు
- సీఎం చంద్రబాబు



**విశాఖపట్నం**

ఒక వ్యక్తి విలాసవంతంగా జీవితం కోసం తన స్వార్థం కోసం ఎలాంటి సంఘటనలు చేస్తాడో రుషికొండ లాంటి ప్యాలెస్ చూస్తే తెలిసిపోతుందని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు. వైఎస్సార్ కాంగ్రెస్ హయాంలో జగన్ మోహన్ రెడ్డి తన కోసం నిర్మించుకున్న రుషికొండ ప్యాలెస్ ను శనివారం చంద్రబాబు పరిశీలించారు. అనంతరం చంద్రబాబు మీడియాతో మాట్లాడు తూ.. ఋషి కొండ లో వాస్తవాలు తెలపాలని మీడియా అనేక రకాలుగా ప్రయత్నం చేసింది. అనేక పర్యావరణ ప్రేమికులు రావడానికి ప్రయత్నం చేశారు రాలేకపోయారు. నేను కూడా ఋషి కొండ కు రావడానికి ప్రయత్నం చేశాను, నా మిత్రుడు పవన్ కూడా రావడానికి ప్రయత్నం - మిగతా3లో



## జమ్ము కశ్మీర్‌లో ఉగ్రదాడులు దురదృష్టకరం

- కేంద్ర రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్
- సరిహద్దుల్లో ఎలాంటి భద్రతా లోపం లేదు
- ఉగ్రవాదులకు భద్రతా దళాలు తగిన సమాధానం ఇస్తున్నాయి
- ఇది భద్రతా లోపాల సమస్య కాదు. గతంతో పోలిస్తే దాడులు తగ్గాయి



## హమాస్‌కు దెబ్బ మీద దెబ్బ

- ఇజ్రాయెల్ దాడుల్లో పొలిటికల్ చీఫ్ హతం
- ప్రకటించిన ఇజ్రాయెల్ డిఫెన్స్ ఫోర్స్
- కసబ్ మృతిని ధ్రువీకరించిన హమాస్
- అతడు తమ పొలిటికల్ చీఫ్ కాదని, లోకల్ గ్రూప్ అధికారి మాత్రమేనని స్పష్టీకరణ




## వైసీపీకి, మీకు తేడా ఏముంది ?

- కూటమి ప్రభుత్వాన్ని నిలదీసిన షర్మిల
- ఉచిత సిలిండర్‌ను ఇచ్చి సర్‌చార్జీ పేరిట విద్యుత్ భారం మోపుతున్నారని
- ప్రతి యేట ఉచిత సిలిండర్‌కు ప్రభుత్వంపై రూ. 2,685 కోట్లు ఖర్చు అవుతుంటే సర్‌చార్జీల వసూళ్లతో రూ. 6వేల కోట్లు దండుకుంటున్నారు
- సర్‌చార్జీలను ప్రభుత్వమే భరించాలని డిమాండ్

**అమరావతి**

ఏపీలో కూటమి ప్రభుత్వంపై ఏపీపీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల ఆగ్రహం వ్యక్తం చేశారు. కరెంటు సర్‌చార్జీలు పెంచడంపై ఆమె స్పందిస్తూ వైసీపీకి , కూటమి ప్రభుత్వానికి తేడాలేదని పేర్కొన్నారు. వైసీపీ ప్రభుత్వం ఐదేండ్లలో 9 సార్లు విద్యుత్ ఛార్జీలు పెంచితే మీరు మొదలు పెట్టారు కదా అంటూ ఎద్దేవా చేశారు. శనివారం ఆమె మీడియాతో మాట్లాడుతూ ఉచిత సిలిండర్‌ను ఇచ్చి సర్‌చార్జీ పేరిట విద్యుత్ భారం మోపుతున్నారని ఆరోపించారు. ఒక చేత్తో ఇచ్చి మరో చేత్తో లాక్కోవడం అంటే ఇదే మరీ అంటూ వ్యాఖ్యనించారు. ప్రతి యేట ఉచిత సిలిండర్‌కు ప్రభుత్వంపై రూ. 2,685 కోట్లు ఖర్చు అవుతుంటే సర్‌చార్జీల వసూళ్లతో - మిగతా3లో

## సిగ్గుందా..నీ స్థాయికి ప్రధాని చెప్పాలా..

- అంబటిపై మంత్రి నిమ్మల ఆగ్రహం..
- పోలవరం ప్రాజెక్టు ఎత్తు తగ్గించినట్లు ఆధారాలు ఉంటే చూపించాలి
- నిద్రపోయే వాణ్ణి లేపవచ్చు.. నిద్ర నటించే వాణ్ణి ఎవరు లేపగలరు?
- మాకు తెలియకుండా మీ వైయస్సార్ పార్టీకి, నేతలకు మాత్రమే పంపారా!
- పోలవరం ప్రాజెక్టు ఎత్తు 45.72 మీటర్లకు పెంచి పూర్తి చేస్తామని నేను చెబితే సరిపోదా..
- కేంద్రంలోనూ, రాష్ట్రంలోనూ రెండు కూడా ఎన్డీఏ ప్రభుత్వాలే



**అమరావతి**

వైసీపీ నేత మాజీ మంత్రి అంబటి రాంబాబుకు జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు ట్విట్టర్‌లో కౌంటర్ ఇచ్చారు. అబద్ధాలు ఆడడంలో అంబటిది అందె వేసిన చెయ్యి అంటూ విమర్శలు గుప్పించారు. పోలవరం ప్రాజెక్టు ఎత్తు తగ్గించినట్లు ఆధారాలు ఉంటే చూపించాలని ఆయన డిమాండ్ చేశారు. నిద్రపోయే వాణ్ణి లేపవచ్చు.. నిద్ర నటించే వాణ్ణి ఎవరు లేపగలరు? అంటూ సెటైర్లు వేశారు. అలాగే అంబటికి అన్నీ తెలుసని, అయినా వాళ్ల పార్టీ అధినేత మెప్పుకోసం ఆయన చెప్పిన - మిగతా3లో



## స్టీల్‌ప్లాంట్‌పై చంద్రబాబు ద్వంద్వ వైఖరి

- స్టీల్‌ప్లాంట్‌పై కేంద్ర మంత్రులు చెప్తున్నది ఒకరకంగా క్షేతస్థాయిలో దానికి వ్యతిరేకంగా జరుగుతుంది
- ఆంధ్రుల హక్కు విశాఖపై రాజకీయం చేయొద్దు
- ప్లాంట్‌పై జరుగుతున్న తాజా పరిణామాలపై తన వైఖరిని వెల్లడించాలి
- వైసీపీ అధికారంలో ఉన్నప్పుడు స్టీల్‌ప్లాంట్ ప్రైవేటీకరణపై ఒక్క నిర్ణయం తీసుకోలేదు
- పాల డైరీల చరిత్రలో ఎన్నడూ పాల సేకరణ ధర తగ్గించలేదు
- కూటమి ప్రభుత్వం ధర ఎందుకు తగ్గించిందో వివరించాలని
- మాజీ మంత్రి, ఎమ్మెల్సీ బొత్స సత్యనారాయణ

# ప్రజాధనం దుర్వినియోగం

-మొదటిపేజీ తరువాయి

చేశాడు అయిన సరే రాలేక పోయాము. ఈ ప్యాలెస్ చూస్తే ఒక సిఎం విలాసం కోసం పర్యావరణం విధ్వంసం చేసి ప్యాలెస్ కట్టుకోవడం నేను ఎక్కడ చూడలేదు. దేశంలో అనేక ప్యాలెస్ చూసాను గానీ ప్రజా ధనం తో నిర్మించిన ఇలాంటి ప్యాలెస్ ను ఎక్కడ చూడలేదు. ఉత్తరాంధ్ర లో ఇరిగేషన్ కోసం రూ.400 కోట్లు ఖర్చు చేయలేదు కానీ రూ. 500 కోట్లు పెట్టీ ఇలాంటి ప్యాలెస్ నిర్మించుకున్నారు. ఈ ప్యాలెస్ కోసం గతంలో అనేక అబద్ధపు మాటలు మాట్లాడారు. కేవలం టబ్బు కోసం రూ. 36 లక్షలు ఖర్చు చేశారు. అంతే కాకుండా కామోడ్ కోసం రూ.12 లక్షలు ఖర్చు చేశారు. సర్వే నెంబర్ 19 లో మొత్తం 61 ఎకరాలు 9.88 ఎకరాల్లో 7 బ్లాక్ లు కట్టారు. మూడు బ్లా నిర్మించిన ఈ ప్యాలెస్ లో ఒక్కో బ్లాక్ లో సుమారు 3 నుంచి 4 బెడ్ రూం లు కట్టే పరిస్థితి.

కళింగ బ్లాక్ లో సుమారు 300 మందికి సరిపడే కన్ఫ్రెన్స్ హాల్ ను ఏర్పాటు చేశారు.

ఒక దుర్మార్గుడు, కరుగుగట్టిన నేరస్తుడు రాజకీయాలకు పనికి వస్తాడా అని ప్రశ్నిస్తున్న.

**పేదలు పేరు చెప్పి ఇలాంటి ప్యాలెస్ ను కట్టుకుంటాడు.**

ప్యాలెస్ కట్టిన రూ. 500 కోట్లతో రాష్ట్రంలో రోడ్లకు పడిన గుంతలకు ఖర్చు చేసిన బాగుండేది. ఋషి కొండ కట్టడాలపై కోర్టు నుంచి కూడా తప్పించుకునే ప్రయత్నం చేశారు. ఈ ప్యాలెస్ ను ప్రజలు కూడా చూడాల్సిన అవసరం ఎంతైనా ఉంది. గతంలో ప్యాలెస్ లో ఏం జరుగుతుందో బయటపెట్టే ప్రయత్నం చేసిన మీడియాపై పెట్టిన కేసులు కూడా ఎత్తివేస్తం. త్వరలోనే ఈ ప్యాలెస్ పై పూర్తి వివరాలు బయటపెడతాం అని చంద్రబాబు వెల్లడించారు. ఎక్కడ్నించి



చూసినా సీ వ్యూ కనిపించేలా కట్టారని వివరణ టూరిజం డెవలప్ మెంట్ కోసమే ఈ భవనాలు నిర్మించినట్టు గత ప్రభుత్వంలో అనేకసార్లు చెప్పారని, కానీ ఢిల్లీ పెద్దలు వచ్చినప్పుడు విశాఖలోని నేవీ అతిథి గృహంలోనే బస చేస్తుంటారని తెలిపారు. మరి ఎందుకు, ఎవరి కోసం రుషికొండ భవనాలు కట్టినట్టు? అని ప్రశ్నించారు. ఒక వ్యక్తి స్వార్థం కోసమే రుషికొండ ప్యాలెస్ కట్టారని ఆరోపించారు.

బాత్ టబ్ కోసం రూ.36 లక్షలు ఖర్చు చేశారని, గజపతి బ్లాక్ లో ఆఫీస్ కాంప్లెక్స్ కట్టారని వివరించారు. వీళ్లకు ఎక్కడ్నించి చూసినా సముద్రం వ్యూ కనిపించాలని, ఆ మేరకే భవనాలు కట్టారని చంద్రబాబు వెల్లడించారు. తన ప్యాలెస్ లన్నింటిలోకి ఇక్కడే అదిరిపోయే లగ్జరీ కనపడాలని కట్టించుకున్నట్టుందని వ్యాఖ్యానించారు. రుషికొండ భవన సముదాయంలోని కళింగ బ్లాక్ లో 300 మంది పట్టే కాన్ఫరెన్స్ హాల్ కట్టారని తెలిపారు.

"రాజులు కూడా ఇలాంటి ఆఫీసులు కట్టుకుంటారని నేను అనుకోవడంలేదు... వాళ్లకు ఇన్ని తెలివితేటలు లేవు. ఆ కారిడార్ చూస్తుంటే అమెరికా వైట్ హౌస్ లో కూడా అలాంటిది ఉండదేమో అనిపించింది. మన రాష్ట్రపతి భవన్ లోనూ లేదు... రాష్ట్రపతి భవన్ లో ఉన్నది చిన్న కారిడారే... మేం ఢిల్లీ వెళ్లినప్పుడు చూస్తుంటాం... నాడు బ్రిటీష్ వాళ్లు ప్లాన్ చేశారు కానీ, అది చాలా చిన్న కారిడార్.

వాళ్ల పీఏలకు కూడా రూములు కట్టుకున్నారు, పెద్ద కాన్ఫరెన్స్ హాల్ పక్కనే చిన్న కాన్ఫరెన్స్ హాళ్లు కట్టుకున్నారు. ఇప్పుడు గుండె చెదిరిపోయే వాస్తవాలు బయటికి వస్తున్నాయి... ఏకంగా 100 కేవీ సబ్ స్టేషన్, 200 టన్నుల సెంట్రల్ ఏసీ ఏర్పాటు చేశారు. గతంలో షాండ్లియర్లు చూశాం... ఇక్కడ ఫ్యాన్సీ ఫ్యాన్లు ఏర్పాటు చేశారు. ఇక్కడ పనిచేసే సిబ్బంది, సర్వెంట్ల కోసం ఒక పెద్ద బ్లాక్ కట్టారు. ఇలాంటివి కలలో కూడా ఊహించలేం.

నాకు చాలా ఆశ్చర్యం వేస్తోంది. నేను చాలా దేశాలు తిరిగాను కానీ, ఈ దొంగలకు ఇంత ఇన్నోవేషన్ ఎలా వచ్చిందో అర్థం కావడంలేదు. మంచి నీళ్ల మాదిరిగా డబ్బులు ఖర్చు పెట్టారు. అవి వాళ్ల సొంత డబ్బులు కాదు. అన్ని నిబంధనలను ఉల్లంఘించారు. హైకోర్టును, ఎన్జీటీని, కేంద్ర ప్రభుత్వాన్ని కూడా మభ్యపెట్టారు.

అధికారులను కూడా మభ్యపెట్టారు. ఇప్పుడవన్నీ కరెక్టుగా విచారణ జరిగితే ఎంతోమంది ఎగిరిపోతారు. ఇతడు ఒక దుర్మార్గుడు, ఒక కరడుగట్టిన నేరస్తుడు... అందుకే నేను అనేది ఎస్కోబార్ అని. ఇలాంటి వాళ్లు రాజకీయాల్లో ఉండాలా అనేదానిపై చర్చ జరగాలి. పేదలకు, పెత్తందార్లకు మధ్య యుద్ధం అంటాడు... పేదల పేరు చెప్పి ఇలాంటి విలాసవంతమైన భవనాలు కట్టుకుంటాడు. మనం చేసే పని తప్పా, ఒప్పా అనేది మనస్సాక్షి చెబుతుంది... అలాంటిది మనస్సాక్షిని కూడా లెక్కచేయని పరిస్థితికి వచ్చాడు" అంటూ చంద్రబాబు ధ్వజమెత్తారు.

# ఏపీలో త్వరలో ఎన్నికలు..

ఆంధ్రప్రదేశ్‌లో త్వరలోనే పట్టభద్రుల స్థానాలకు ఎన్నికలు జరగనున్నాయని రాష్ట్ర విద్యుత్తు శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ తెలిపారు. పశ్చిమగోదావరి జిల్లా ఇన్‌ఛార్జ్ మంత్రిగా ఉన్న గొట్టిపాటి రవికుమార్ జిల్లాలో పార్టీ నేతలతో సమావేశమై వివిధ అంశాలపై చర్చించారు. పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలతో పాటు నీటి సంఘాల ఎన్నికలు, సహకార సంఘాల ఎన్నికలు జరగనున్నాయన్నారు. ఎన్నికల సన్నద్ధతపై సమావేశంలో చర్చించామని తెలిపారు. కూటమి ప్రభుత్వం ఎన్నికల హామీల అమలు దిశగా ముందుకెళ్తోందన్నారు. తమ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలను ఎలా ప్రజల్లోకి తీసుకెళ్లాలనేదానిపై చర్చించామన్నారు. గత ఐదేళ్ల వైసీపీ పాలనలో రాష్ట్రం సర్వ నాశనమైందని మంత్రి పేర్కొన్నారు. రాష్ట్రంలో విద్యుత్తు సమస్యలు ఉన్నాయని, అలాగే జిల్లాలో రోడ్ల సమస్య ఉందని ప్రజాప్రతినిధులు తన దృష్టికి తీసుకువచ్చారని తెలిపారు. రానున్న రోజుల్లో రాజకీయంగా, అభివృద్ధి పరంగా ముందుకు వెళ్తామని మంత్రి గొట్టిపాటి రవికుమార్ తెలిపారు. రహదారుల మరమ్మతులు క్రమం తప్పకుండా చేయాలన్నారు. గత వైసీపీ ప్రభుత్వ నిర్లక్ష్యం కారణంగా రాష్ట్రంలో రోడ్ల



పరిస్థితి అధ్వానంగా తయారయ్యాయన్నారు.

**ప్రజలపై భారం తగ్గించాం**

రాష్ట్రంలో రహదారుల నిర్వహణను గత వైసీపీ ప్రభుత్వం పట్టించుకోలేదన్నారు. కేంద్ర ప్రభుత్వ సహకారంతో రహదారుల నిర్మాణంతో పాటు రోడ్ల మరమ్మతులు చేయిస్తామన్నారు. గత వైసీపీ ప్రభుత్వం చెత్తపై పన్ను విధించిందని, తాము అధికారంలోకి రాగానే చెత్త పన్నును తొలగించామన్నారు. ట్రూ అప్ ఛార్జీల భారం ప్రజలపై మోపింది తాము కాదన్నారు. జగన్ ఆ భారం ప్రజలపై వేసి నెమ్మదిగా తప్పుకున్నారని మంత్రి విమర్శించారు. అనుయాయులకు మేలు చేయడం కోసం జగన్ ఎక్కువ ధరకు విద్యుత్తు కొనుగోలు చేశారని మంత్రి గొట్టిపాటి రవికుమార్ ఆరోపించారు. జగన్ చేసిన తప్పుల కారణంగా నేడు ప్రజలపై భారం పడుతుందన్నారు. ప్రతి ఏడాది విద్యుత్తు వినియోగం పెరుగుతోందని, దానికి అనుగుణంగా ఉత్పత్తి పెంచాల్సిన అవసరం ఉందన్నారు. రాయలసీమ జిల్లాలు విద్యుత్తు ప్రాజెక్టులకు అనుకూలమని మంత్రి తెలిపారు. బయట నుంచి విద్యుత్తు కొనుగోలు చేయకూడదని తమ ప్రభుత్వం నిర్ణయించిందన్నారు.

**స్మార్ట్ మీటర్లు పెట్టలేదు..**

ఆంధ్రప్రదేశ్‌లో కూటమి ప్రభుత్వం ఏర్పడి నాలుగు నెలలు మాత్రమే అయిందని, తక్కువ వ్యవధిలో అద్భుతాలు చేయలేమన్నారు. రాష్ట్రాన్ని ఐదేళ్లపాటు వైసీపీ నాశనం చేసిందని, జగన్ పాలనలో అభివృద్ధి కుంటిపడిందన్నారు. రాష్ట్రంలో ఎక్కడా స్మార్ట్ మీటర్లు పెట్టలేదని, కేవలం వైసీపీ తమ ప్రభుత్వంపై అసత్య ఆరోపణలు చేస్తోందని మంత్రి స్పష్టం చేశారు. ఇప్పటికైనా వైసీపీ అసత్య ప్రచారాలను మానుకోవాలన్నారు.

# మరో 40 ఏళ్ల కోసం బాబు ప్లాన్

**విజయవాడ:** ప్రాంతీయ పార్టీ నాలుగు దశాబ్దాల పాటు మనగలగడం అసమాన్యం. కానీ తెలుగుదేశం పార్టీ మాత్రం దానిని అధిగమించింది. పుష్కరకాలం ఎన్టీఆర్ ఆ బాధ్యతలు చూడగా.. మూడు దశాబ్దాలకు పైగా పార్టీని నడిపించారు చంద్రబాబు. తెలుగుదేశం పార్టీలో సీనియర్లకు కొదువ లేదు. పార్టీ ఆవిర్భావం నుంచి అంటిపెట్టుకున్న నాయకులు కూడా ఉన్నారు. చంద్రబాబుతో సమకాలీకులు కూడా ఉన్నారు. చంద్రబాబు సర్కారులో కీలక పదవులు అనుభవించిన వారు ఉన్నారు. అయితే చాలామంది సీనియర్లు రిటైర్మెంట్ ఆలోచనలో ఉన్నారు. ఇటీవల సార్వత్రిక ఎన్నికల్లో సీనియర్లు పక్కకు తప్పుకున్నారు. తమకు తాముగా స్వచ్ఛంద పదవీ విరమణ చేశారు. చాలామంది తమ వారసులను తెరపైకి తెచ్చారు. అయితే ఇక్కడే ఒక పరిణామం. ఎన్నికల్లో పోటీ చేసి చాలామంది సీనియర్లు గెలిచారు కూడా. కానీ వారికి సైతం మంత్రి పదవులు దక్కలేదు. అటు నామినేటెడ్ పదవుల్లో సైతం యువతకు ప్రాధాన్యం ఇచ్చారు చంద్రబాబు. దాదాపు అన్ని కొత్త మొఖాలే. తెలుగుదేశం పార్టీ మరో నాలుగు దశాబ్దాల పాటు ఉనికి చాటుకోవాలంటే.. యంగ్ జనరేషన్ కు ప్రాధాన్యం ఇవ్వాలని భావిస్తున్నట్లు సమాచారం. మరోవైపు నారా లోకేష్ ను దృష్టిలో పెట్టుకొని సైతం యంగ్ టీంను రంగంలోకి దించినట్లు తెలుస్తోంది. అయితే చంద్రబాబు సన్నిహిత నేతలు సైతం అలా పక్కకు తప్పుకున్నారు. వారి ప్లేసులో వారసులు వచ్చారు. చంద్రబాబుకు తండ్రులు సపోర్ట్ చేస్తే.. లోకేష్ కు తనయులు ఇప్పుడు మద్దతుగా నిలవడం విశేషం. ఇదంతా పక్కా ప్లాన్ తోనే జరుగుతున్నట్లు ప్రచారం నడుస్తోంది. విశ్లేషకులు సైతం ఇదే అభిప్రాయాన్ని వ్యక్తం చేస్తున్నారు. ఈసారి తొలిసారిగా ఎమ్మెల్యేగా ఎన్నికైన పదిమందికి మంత్రి పదవులు దక్కాయి. చంద్రబాబుతో పోటీగా రాజకీయం చేసిన హేమాహేమీలను సైతం పక్కన పడేశారు. అయితే అది పార్టీ కోసం తీసుకున్న నిర్ణయం కావడంతో సీనియర్లు ఎవరు అసంతృప్తి వ్యక్తం చేయలేదు. మరోసారి అసంతృప్తి వ్యక్తం చేసి వైసిపి కి ఛాన్స్ ఇస్తే.. తమ వారసుల రాజకీయ భవిష్యత్తు కూడా ఇబ్బంది అవుతుందని సీనియర్లకు తెలుసు. అందుకే ఈ విషయంలో సీనియర్లు మౌనంగా ఉన్నారు. పదవులు దక్కలేదన్న అసంతృప్తి ఎక్కడా కనిపించకుండా చూసుకుంటున్నారు. ఎన్నికల్లో సీనియర్ నేతలుగా ఉన్న అశోక్ గజపతిరాజు, యనమల రామకృష్ణుడు, గౌతు శ్యామసుందర శివాజీ, జెసి ప్రభాకర్ రెడ్డి, పతివాడ నారాయణ స్వామి నాయుడు లాంటి నేతలు పక్కకు తప్పుకున్నారు. అవకాశం ఉన్నచోట వారి వారసులను తెరపైకి తెచ్చారు. చంద్రబాబు పిలిచి మరీ వారికి టిక్కెట్లు ఇచ్చారు. వారంతా ఎమ్మెల్యేలుగా గెలిచారు. అయితే నేతల వారసులకు సంబంధించి టీజీ వెంకటేష్ కుమారుడు టీజీ భరత్ కు మాత్రమే మంత్రి పదవి దక్కింది. అయితే చాలామందికి ఎటువంటి బ్యాక్ గ్రౌండ్ లేకపోయినా, కొత్తగా గెలిచినా మంత్రి పదవి ఇచ్చారు చంద్రబాబు. ఇదంతా ఓ నాలుగు దశాబ్దాల పాటు తెలుగుదేశం పార్టీ ఉనికి కోసమేనని విశ్లేషకులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.

# పోలవరంపై వైసీపీ రాజకీయాలు

**ఏలూరు :** ఎన్డీఏలో టిడిపి కీలక భాగస్వామిగా ఉంది. ఏపీ విషయంలో కేంద్రం సానుకూలంగా స్పందిస్తోంది. అయితే ఇదే అదునుగా చాలా విషయాలను తెరపైకి తెస్తున్నారు జగన్. చంద్రబాబుకు ట్రాప్ చేసే పనిలో పడ్డారు.పోలవరం ప్రాజెక్టుపై కూటమి ప్రభుత్వం ప్రత్యేకంగా ఫోకస్ పెట్టింది. వీలైనంత త్వరగా పూర్తి చేయాలన్న ఆలోచనతో ఉంది. కేంద్ర ప్రభుత్వం సైతం సానుకూలంగా స్పందించింది. అమరావతి రాజధానితో పాటు పోలవరం ప్రాజెక్టు నిర్మాణానికి సహాయం అందిస్తామని హామీ ఇచ్చింది. అంతవరకు ఓకే కానీ మరోసారి పోలవరం ప్రాజెక్టును రాజకీయం చేసే పనిలో పడింది వైసిపి. ఈ ఎన్నికల్లో వైసీపీ దారుణ పరాజయం చవిచూసింది. కనీసం ప్రతిపక్ష హోదా కూడా దక్కలేదు. ఈ తరుణంలో ఏపీలో ఎలా పుంజుకోవాలి అని ఆలోచిస్తోంది వైసిపి. గత ఐదేళ్లుగా వైసీపీ ప్రభుత్వం పై వ్యతిరేకత పెంచడంలో పోలవరం ప్రాజెక్టు ఒక అస్త్రంగా మారింది అప్పటి విపక్షాలకు. ఇప్పుడు అదే పోలవరం ప్రాజెక్టును అడ్డం పెట్టుకుని టిడిపి కూటమి ప్రభుత్వాన్ని ఇరుకున పెట్టాలని భావిస్తోంది వైసిపి. ముఖ్యంగా పోలవరం ప్రాజెక్టు ఎత్తు విషయంలో అభ్యంతరాలు వ్యక్తం చేస్తోంది. కేంద్రంలో కీలక భాగస్వామిగా ఉన్న టిడిపి ఈ విషయంలో ఏం చేస్తున్నట్టు అని జగన్ ప్రశ్నిస్తున్నారు. పోలవరం ఎత్తు తగ్గించేస్తున్నారని.. అయినా చంద్రబాబు స్పందించడం లేదని వైసీపీ అధినేత తాజాగా ప్రశ్నించారు. రాష్ట్ర భవిష్యత్తుకు దిక్సూచిగా నిలిచే పోలవరం విషయంలో చంద్రబాబు చేస్తున్న నిర్లక్ష్యం రాష్ట్రానికి శాపంగా మారుతుందని ఆందోళన వ్యక్తం చేశారు జగన్. పోలవరం ప్రాజెక్టు గరిష్ట ఎత్తు 45.72 మీటర్లకే సవరించిన అంచనాలకు ఒప్పించాలని ఆయన తాజాగా డిమాండ్ చేశారు. చంద్రబాబుకు వ్యతిరేకంగా ట్వీట్ చేశారు.వాస్తవానికి పోలవరం గరిష్ట ఎత్తు 45.72 మీటర్లుగా డిజైన్ చేశారు. అయితే దానిని 41.15 మీటర్లకు తగ్గించారన్నది వైసీపీ నుంచి వస్తున్న ఆరోపణ. దీంతో నీటి నిల్వ సామర్థ్యం తగ్గుతుందని.. 194.6 టీఎంసీలు ఉండాల్సిన నీటి నిల్వ.. 115 టీఎంసీలకే పడిపోతుందని వైసిపి కొత్త వాదనలను తెరపైకి తెచ్చింది. నిపుణులు సైతం ఆందోళన వ్యక్తం చేస్తున్నారని చెబుతోంది. ఎత్తు తగ్గింపు వల్ల కుడి ఎడమ ప్రధాన కాలువల పరిధిలో శివారు ఆయకట్టుకు నీరు అందదని ఆందోళన వ్యక్తం చేస్తోంది వైసిపి. 2018లో తెచ్చిన డిమాండ్లను జగన్ తెరపైకి తేవడం విశేషం. అప్పట్లో విభజన హామీల అమలు విషయంలో కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తేలేకపోయారని జగన్ ఆరోపించారు.కేంద్రంలోని ఎన్డీఏ ప్రభుత్వంలో కీలక భాగస్వామిగా ఉన్న ఏపీకి ఎటువంటి ప్రయోజనం లేకుండా పోయిందని జగన్ చెప్పుకొచ్చేవారు. పదేపదే ఎన్డీఏ నుంచి బయటకు రావాలని సవాల్ చేసేవారు. అదే సమయంలో వైసీపీ బీజేపీతో స్నేహానికి తహతహలాడేది. ఈ తరుణంలో చంద్రబాబు జగన్ ట్రాప్ లో పడ్డారు. వన్ ఫైన్ మార్నింగ్ ఎన్డీఏ నుంచి బయటకు వచ్చేసారు. అప్పటినుంచి చంద్రబాబుకు, తెలుగుదేశం పార్టీకి కష్టాలు ప్రారంభమయ్యాయి. మరోసారి అదే వ్యూహంతో జగన్ ముందుకు కదులుతున్నట్లు తెలుస్తోంది. అయితే గత అనుభవాల దృష్ట్యా చంద్రబాబు వెనక్కి తగ్గుతారా? జగన్ ట్రాప్ లో పడతారా? అన్నది తెలియాల్సి ఉంది.

## స్టీల్‌ప్లాంట్‌పై చంద్రబాబు ద్వంద్వ వైఖరి

**అమరావతి :** విశాఖ ఉక్కు కర్మాగారంపై ఏపీ సీఎం చంద్రబాబు స్పష్టత ఇవ్వాలని వైసీపీ నాయకుడు, మాజీ మంత్రి, ఎమ్మెల్సీ బొత్స సత్యనారాయణ డిమాండ్ చేశారు. స్టీల్‌ప్లాంట్‌పై కేంద్ర మంత్రులు చెప్తున్నది ఒకరకంగా క్షేత్రస్థాయిలో దానికి వ్యతిరేకంగా జరుగుతుందని విమర్శించారు.



విశాఖలో మాజీ మంత్రి అమర్నాథ్‌తో కలిసి మీడియాతో మాట్లాడారు. స్టీల్‌ప్లాంట్‌పై సీఎం ద్వంద్వ వైఖరిని అవలంభిస్తున్నారని ఆరోపించారు. ఆంధ్రుల హక్కు విశాఖపై రాజకీయం చేయొద్దని సూచించారు. ప్లాంట్‌పై జరుగుతున్న తాజా పరిణామాలపై తన వైఖరిని వెల్లడించాలని కోరారు. వైసీపీ అధికారంలో ఉన్నప్పుడు స్టీల్‌ప్లాంట్ ప్రైవేటీకరణపై ఒక్క నిర్ణయం తీసుకోలేదని వెల్లడించారు. పాల డైరీల చరిత్రలో ఎన్నడూ పాల సేకరణ ధర తగ్గించలేదని, కూటమి ప్రభుత్వం ధర ఎందుకు తగ్గించిందో వివరించాలని కోరారు. పాడి రైతుల సమస్యలపై ప్రభుత్వం స్పందించాలని డిమాండ్ చేశారు. ఇసుక ఉచితం అని చెప్పి ప్రజలను మోసం చేశారని ఆరోపించారు. ఇసుక పాలసీపై ఇంకా విధి విధానాలు ఖరారు కాకపోవడం దురదృష్టకరమని అన్నారు. ఉచిత ఇసుక ఎప్పుడు లభిస్తోందో చెప్పాలన్నారు. రాష్ట్రంలో శాంతి భద్రతలు లోపించాయని, మహిళలు, చిన్నారులపై దౌర్జన్యాలు జరుగుతున్నాయని ఆరోపించారు. నిందితులను పట్టుకోవడంలో పోలీసులు ఎందుకు విఫలమవుతున్నారని ప్రశ్నించారు . చట్టం అందరికి సమానంగా అమలు చేయాల్సిన అవసరముందని సూచించారు.

## సిగ్గుందా..నీ స్థాయికి ప్రధాని చెప్పాలా..

-మొదటిపేజీ తరువాయి

అబద్ధాలనే ఈయన పదేపదే చెబుతున్నారన్నారు.

**అంబటికి వార్నింగ్ :**

పోలవరం ఎత్తు తగ్గిస్తున్నట్లు అసలు మీకు ఎవరు చెప్పారు? ఎప్పుడు చెప్పారు? మీ దగ్గర ఆధారాలు ఉంటే చూపించండని అంబటిని మంత్రి నిమ్మల నిలదీశారు. మాకు తెలియకుండా మీ వైయస్సార్ పార్టీకి, నేతలకు మాత్రమే పంపారా! పోలవరం ప్రాజెక్టు ఎత్తు 45.72 మీటర్లకు పెంచి పూర్తి చేస్తామని నేను చెబితే సరిపోదా.. ప్రధాని మోదీ, కేంద్ర జల శక్తి మంత్రితో చెప్పించాలని అనడానికి మీకు అసలు సిగ్గుందా! అంటూ నిమ్మల ఫైర్ అయ్యారు. కేంద్రంలోనూ, రాష్ట్రంలోనూ రెండు కూడా ఎన్డీఏ ప్రభుత్వాలేనని.. తమది డబల్ ఇంజిన్ సర్కార్ అని.. ఆ విషయం గుర్తెరిగి మాట్లాడండి అని మంత్రి నిమ్మల వైసీపీ నేత అంబటికి వార్నింగ్ ఇచ్చారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలది ఒకటే మాట, ఒకటే బాట అని వ్యాఖ్యానించారు. మా అధినేత, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు పోలవరం, అమరావతి రెండూ, రెండు కళ్ళు అని ప్రగతి, సంక్షేమం ఆయనకు సమప్రాధాన్యం అని చెప్పుకొచ్చారు. అందువల్ల పోలవరాన్ని సాంకేతిక సలహా మేరకు ముందుకు తీసుకువెళతామన్నారు. పోలవరం ప్రాజెక్టుపై మాకు 100కు 150 శాతం చిత్తశుద్ధి ఉందన్నారు. పోలవరం అవశ్యకత మీకంటే మాకు బాగా తెలుసని.. ప్రాజెక్టు ఎత్తుని 41.15 మీటర్లకు కుదించేలా చంద్రబాబు కేంద్రంతో రహస్య ఒప్పందం చేసుకుని ఆ విషయం గోప్యంగా ఉంచినట్టు అంబటి ఆరోపించడం చూస్తే ఆయన మానసిక పరిస్థితి మీద డౌట్ వస్తుందని చురకలు వేశారు.

**డైవర్షన్ పాలిటిక్స్ మానుకోండి:**

అక్టోబర్ 9న ఇచ్చిన రూ. 2348 కోట్లు మళ్ళించామనడం ఇదొక తప్పుడు ఆరోపణన్నారు. నిరూపించే దమ్ముందా మీకు? అంటూ ప్రశ్నించారు. పోలవరం ప్రాజెక్టును నిర్దేశిత సాంకేతిక ప్రమాణాల మేరకు నిర్మించి తీరుతామన్నారు. ఆంధ్రుల అభిమానాన్ని శాశ్వతంగా చూరగొంటామని.. ప్రజలకు జవాబుదారీతనంగా ఉంటామని కామెంట్స్ చేశారు. మీరు అబద్ధాలు మానేయండి. డైవర్షన్ పాలిటిక్స్ మానుకోండి. మీరు ఎన్ని జిమ్మిక్కులు చేసినా మసక బారిన మీ పార్టీ బతికి బట్ట కట్టడం కష్టం అంటూ ఎద్దేవా చేశారు.

## వైసీపీకి, మీకు తేడా ఏముంది ?

-మొదటిపేజీ తరువాయి

రూ. 6వేల కోట్లు దండుకుంటున్నారని విమర్శించారు. వైసీపీ ప్రభుత్వంలో తీసుకున్న నిర్ణయం వల్లే సర్‌చార్జీలు వసూలు చేస్తున్నామని కూటమి ప్రభుత్వం కుంటిసాకులు చెబుతుందని పేర్కొన్నారు. సర్‌చార్జీలను ప్రభుత్వమే భరించాలని ఆమె డిమాండ్ చేశారు. ప్రభుత్వం సర్‌చార్జీల నిర్ణయాన్ని వెనక్కి తీసుకోకపోతే కాంగ్రెస్ ఉద్యమిస్తుందని వెల్లడించారు.


**ఈ నెల 5న ధర్నాలకు పిలుపు**

కూటమి ప్రభుత్వం ప్రారంభించిన ఉచిత గ్యాస్ సిలిండర్ పథకంపై ఏపీ కాంగ్రెస్ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల విరుచుకుపడ్డారు. ఏడాదికి మూడు సిలిండర్లు ఉచితంగా ఇస్తూ పేద కుటుంబాల్లో దీపం పెట్టామని గఫ్ఫాలు కొట్టుకుంటున్న కూటమి సర్కార్ విద్యుత్ సర్దుబాటు చార్జీలతో మరోవైపు వాతలు పెడతుందని ఆగ్రహం వ్యక్తం చేశారు.ఒక చేత్తో ఇచ్చి మరో చేత్తో లాక్కోవడం అంటే" ఇదే మరి అని ధ్వజమెత్తారు. ఉచిత సిలిండర్ల పథకం కింద ఏడాదికి ఇచ్చేది రూ.2685 కోట్లు.. ప్రజల దగ్గర నుంచి కరెంటు బిల్లుల రూపంలో ముక్కుపిండి అదనంగా వసూలు చేసేది రూ.6వేల కోట్లు. ఇంకా రూ.3వేల కోట్లు ప్రజలపైనే అధనపు భారం పడుతుంది కదా అని వైఎస్ షర్మిల ప్రశ్నించారు. దీపం %-% 2 కింద వెలుగులు పక్కన పెడితే .. కరెంటు బిల్లుల రూపంలో కుటుంబాల్లో కూటమి ప్రభుత్వం నింపేది కారు చీకట్లు అని విమర్శించారు. గత వైసీపీ చేసిన పాపమే ఇది అని.. ఈ ప్రభుత్వానికి సంబంధం లేదని, బిల్లుల వసూళ్లకు అనుమతి ఇచ్చింది %ూాాజు=జ% తప్ప.. మేము కాదని, చెప్తున్నవి కుంటి సాకులు తప్ప మరోటి కాదు అని మండిపడ్డారు. గత ప్రభుత్వం 9 సార్లు చార్జీలు పెంచిందని, తాము అధికారంలోకి వచ్చాక.. ఒక్క రూపాయి కూడా అదనపు భారం మోపమని, అవసరం అయితే 35 శాతం చార్జీలు తగ్గిస్తామని హామీలు ఇచ్చారని గుర్తుచేశారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని డిమాండ్ చేశారు. వైసీపీ ప్రభుత్వం 5 ఏళ్లలో 9 సార్లు చార్జీలు పెంచితే, మీరూ మొదలుపెట్టారు కదా.. మీకు వాళ్లకు ఏంటి తేడా అని ప్రశ్నించారు. గత ఐదేళ్లలో వైసీపీ ప్రభుత్వం రూ.35 వేల కోట్లు ప్రజలపై భారం మోపితే, మీరు కూడా భారం మోపడం మొదలు పెట్టారు కదా.. మీకు వాళ్లకు ఏంటి తేడా అని నిలదీశారు. రూ.6వేల కోట్లు ప్రజలపై మోపడం భావ్యం కాదని హితవు పలికారు. బీజేపీ కి మద్దతు ఇస్తున్నారు కదా.. కేంద్రం నుంచి సాయం తీసుకురావాలని.. ప్రభుత్వమే ఈ భారం మోయాలని డిమాండ్ చేశారు. ప్రజలపై సర్దుబాటు చార్జీల భారాన్ని మోపినందుకు నిరసనగా ఈ నెల 5 న రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళనలకు పిలుపునిచ్చారు.

## ప్రజాస్వామ్య బద్ధంగా ఆలోచించే ఏకైక పార్టీ తెలుగుదేశం

**విజయవాడ:** ఆంధ్రప్రదేశ్ అవతరణ దినోత్సవం ఎట్టి పరిస్థితుల్లోనూ నవంబర్ 1వ తేదీన కాకపోవచ్చు అని మంత్రి కొలుసు పార్థసారథి కీలక వ్యాఖ్యలు చేశారు. తూర్పు నియోజకవర్గంలో ఇవాళ(శనివారం) సభ్యత్వ నమోదు కార్యక్రమంలో మంత్రి పార్థసారథి, ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్, ఆర్టీసీ చైర్మన్ కొనకళ్ళ నారాయణ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి కొలుసు పార్థసారథి మాట్లాడుతూ... ప్రజాస్వామ్య బద్ధంగా ఆలోచించే ఏకైక పార్టీ తెలుగుదేశం అని ఉద్ఘాటించారు. కుటుంబ సభ్యులకు కాకుండా వేరే సామాజిక వర్గానికి చెందిన వారిని టీడీపీ అధ్యక్ష పదవి కట్టబెట్టిన ఘనత చంద్రబాబుకే దక్కిందని మంత్రి కొలుసు పార్థసారథి కొనియాడారు. బలహీన వర్గాలకు తెలుగుదేశం పార్టీ మొదటి నుంచి పెద్దపీట వేస్తుందని వివరించారు. ప్రజాస్వామ్యబద్ధంగా తెలుగుదేశం పార్టీ ఆలోచిస్తుంటే... వైసీపీ మాత్రం జీవితకాలం అధ్యక్షుడిని తానేనని విస్తృత స్థాయి సమావేశంలో పెట్టుకున్న వ్యక్తి జగన్ అని విమర్శించారు. చంద్రబాబు రాష్ట్ర అభివృద్ధి కోసం దూర దృష్టితో ఆలోచిస్తారని తెలిపారు. గతంలో ఎక్కడ చూసినా అసభ్యంగా మాట్లాడే వైసీపీ నేతలను చూసేవాళ్లమని.. నాలుగు నెలల నుంచి అటువంటివి ఏమీ లేవని చెప్పారు. ఏపీ అభివృద్ధి గురించి ఖూనీకోరులు కూడా మాట్లాడటం దెయ్యాల వేదాలు వల్లించినట్లుగా ఉన్నాయని మంత్రి కొలుసు పార్థసారథి విమర్శలు చేశారు. పొట్టి శ్రీరాములుకు వైసీపీ ప్రభుత్వం ఏ విధంగా గౌరవం ఇచ్చింది అనేది అందరికీ తెలుసునని విమర్శించారు.

షణ్ముఖ వెలుగు
ప్రతి వార్త వెలుగు వైపు
తెలుగు దినపత్రిక
ప్రకాశం

## శ్రీగిరిలో ఆకాశ దీపం ప్రారంభం

### కార్తీక మాసానికి శుభ శ్రీకారం

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, నవంబర్ 2)

పవిత్ర కార్తీక మాస ప్రారంభాన్ని పురస్కరించుకుని ఒంగోలులోని కుర్తాళం శ్రీ సిద్ధేశ్వరీ పీఠ పాలిత శ్రీగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారి ఆలయంలో శనివారం రాత్రి ఆకాశ దీపాన్ని భక్తి శ్రద్ధలతో వెలిగించారు. శ్రీగిరి దేవస్థానం ధర్మకర్తల మండలి చైర్ పర్సన్ ఆలూరు ఝాన్సీ రాణి,కార్య నిర్వహణ ధర్మకర్త సివి రామకృష్ణారావు, ధర్మకర్తలు ఆలూరు వెంకటేశ్వర రావు, (తరువాయి 4లో...)

# హైడ్రా వస్తేనే స్పందిస్తారా...?

**అడ్డగోలుగా చెరువుల దోపిడి**
**ఉమ్మడివరం, కొండారెడ్డి, పుల్లలచెరువు, కాటివీరన్న చెరువులు దర్జాగా కబ్జా..?**
**పుల్లలచెరువులోనూ అంతే**
**ఆ పై యథేచ్ఛగా పంటల సాగు**
**చెరువుల వైపు కన్నెత్తి చూడని ఇరిగేషన్, రెవెన్యూ అధికారులు**
**రాజకీయ ఒత్తిళ్ళే కారణమంటూ పలు ఆరోపణలు**
**చెరువులు కుంచించుకుపోతున్నా పట్టించుకోని వైనం**

(షణ్ముఖ వెలుగు, యర్రగొండపాలెం ఇన్‌ఛార్జి, నవంబర్ 2)

నియోజకవర్గంలో అక్రమణదారుల గుప్పెట్లో సాగునీటి చెరువులు రోజురోజుకి కుంచించుకుపోతున్నాయి. కానీ చెరువులను కాపాడాల్సిన బాధ్యత కలిగిన నీటి పారుదల శాఖ, రెవెన్యూ అధికారులు,రాజకీయ నాయకులు కబ్జా దారులకు వత్తాసు పలుకుతూ ఉండడంతో చెరువులు కనుమరుగైపోయే దుస్థితి ఏర్పడిందని రైతులు, ప్రజలు వాపోతున్నారు. రాచకొండ రెవెన్యూ పరిధిలోని ఉమ్మడివరం గ్రామ ఇలాకాలో ఉన్న సర్వే నెంబర్ 292 లో 91.74 ఎకరాల విస్తీర్ణంలో ఉన్న కొండారెడ్డి చెరువు రోజురోజుకు ఆక్రమణదారుల్లో బందీగా మారగా సదరు ఆయకట్టు రైతులు ఆందోళనలో ఉన్నారు .చెరువులు రోజురోజుకు ప్రభుత్వాలు మారేకొద్ది రాజకీయ నాయకుల సిఫారసుతో స్థానిక అధికారుల మద్దతుతో యధేచ్ఛగా చెరువులు ఆక్రమిస్తూ వివిధ పంటలను సాగు చేసుకుంటూ నిబంధనలకు విరుద్ధంగా సాగులో ఉన్నారు. ఇదంతా మండల కేంద్రానికి సమీపంలోనే జరుగుతున్న ఒక్క రైతులు మినహా ఎవరూ కూడా ఇదేం పద్ధతని ప్రశ్నించకపోవడం విడ్డూరంగా ఉందని సన్న, చిన్నకారు రైతులు బడుగు బలహీన వర్గాల రైతులు ప్రశ్నిస్తున్నారు. వాస్తవానికి గ్రామాల్లోని చెరువులు, కుంటలు ప్రభుత్వ స్థలాలు ప్రభుత్వ భూములను కాపాడాల్సిన బాధ్యత సంబంధిత ఇరిగేషన్ శాఖ రెవెన్యూ అధికారులపై ఉంది. అయితే చుట్టపుచూపుగా విధులకు హాజరవుతుండడంతో ఆక్రమణదారుల నుంచి వారు అవినీతికి పాల్పడుతూ ఉండడంతో ఇవేమీ ఆ శాఖకు పట్టడం లేదని విమర్శలు జోరుగా వినిపిస్తున్నాయి.







ఎర్రగొండపాలెం నియోజకవర్గ పరిధిలోని ఐదు మండలాల్లో ఇదే పరిస్థితి నెలకొందని రైతులు ఆవేదన చెందుతున్నారు. పుల్లలచెరువు మండల కేంద్రంలోని కాటివీరన్న చెరువు, రామానాయుడు చెరువు సైతం ఇలాగే ఆక్రమణలకు గురై అక్కడి రైతులు, స్థానికులు సంవత్సరాల తరబడి ఆందోళన వ్యక్తం చేస్తున్నా రెవెన్యూ అధికారులు పట్టించుకోకపోవడం పై అనేక విమర్శలు వినిపిస్తున్నాయి. ఇటీవలే మండలానికి వచ్చిన జిల్లా కలెక్టర్‌కు సైతం అనేకమైన ఫిర్యాదులు, భూ సమస్యలపై, ప్రభుత్వ స్థలాల ఆక్రమణలపై వచ్చిన వినతులపై కనీసం గ్రామస్థాయిలో ఉన్న క్షేత్రస్థాయిలో పనిచేసే అధికారులకు ఎలాంటి కనువిప్పు కలగడం లేదు. చెరువులను రక్షించాల్సిన ఇరిగేషన్, రెవెన్యూ అధికారులు మామూళ్ళ మత్తులో మునిగితేలుతున్నారు. ఇలా చెరువులు, ప్రభుత్వ భూములు, ప్రభుత్వ స్థలాలు, విలువైన ఆస్తులు అన్యాక్రాంతానికి గురవుతుంటే స్థానిక అధికారులంతా చోద్యం చూస్తున్నారా అంటూ ప్రభుత్వాన్ని నిలదీస్తున్నారు. గతంలో చెరువులను ఆక్రమణలకు గురైన సమయంలో స్థానిక అధికారులు తూతూ మంత్రంగా సర్వేలు చేసి చెరువుల చుట్టూ కంచెలు వేసి కేవలం ఫోటోలు మాత్రమే దిగి కబ్జాదారులకు అనుకూలంగా వ్యవహరించారని విమర్శలున్నాయి. నూతన ప్రభుత్వం ఏర్పడినా చెరువుల ఆక్రమణల పై ఎలాంటి చర్యలు లేకపోవడంతో చెరువులను పూర్తిగా ప్రజలు మరిచిపోయే అవకాశం ఉందని మేధావులు, విద్యావేత్తలు అభిప్రాయాలను వ్యక్తం చేస్తున్నారు.

### ఇరిగేషన్ అధికారులు ఎక్కడ..?

యర్రగొండపాలెం మండల కేంద్రంలో నీటిపారుదల శాఖ సబ్ డివిజన్ కార్యాలయం ఉంది. ఆ కార్యాలయం కేంద్రంగా డివిజన్‌లోని ఎర్రగొండపాలెం, త్రిపురాంతకం, పుల్లలచెరువు మండలాల్లోని సాగునీటి చెరువులు, కుంటలను పరిరక్షించి సంరక్షించాల్సిన బాధ్యత ఆ శాఖ అధికారులపై ఉంది. అయితే సంవత్సరాలుగా ఇరిగేషన్ జేఈ ఎవరనే విషయం పుల్లలచెరువు మండలంలోని రైతులకు, ప్రజలకు అసలు తెలియదంటే ఈ విషయాన్ని తప్పక నమ్మాల్సి ఉంది. కనీసం నెలకు ఒకసారి అయినా క్షేత్రస్థాయిలో సంబంధిత జేఈ లేదా డిఈ స్థాయి అధికారులు కనీసం ముఖమైనా చూపించకపోవడంతో రైతులు వారెవరు అంటూ ప్రశ్నించడం విశేషం. దీంతో ఇక్కడ చెరువులు దర్జాగా కబ్జా అవుతున్న వారేమీ పట్టినట్లుగా, అంటీ ముట్టినట్లుగా వ్యవహరిస్తూ కబ్జా అవుతున్న విషయాన్ని తెలుసుకున్న వెంటనే అమ్యామ్యాలకు పాల్పడుతున్నారనే ఆరోపణలు బలంగా వినిపిస్తున్నాయి. ఇప్పటికైనా ఈ విషయాలపై జిల్లా కలెక్టర్ విచారణకు ఆదేశించి సదరు అధికారులు, ఆక్రమణదారుల పై చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

## రోడ్డు మరమ్మతు పనులకు శ్రీకారం

**గుంతల రహిత ఆంధ్రప్రదేశ్ కార్యక్రమం ప్రారంభించిన కలెక్టర్ ఏ తమీమ్ అన్సారియా**

**మద్దులూరు గ్రామంలో మిషన్ పాట్ హెూల్ ఫ్రీ ఏపీ**



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, నవంబర్ 2)

మిషన్ పాట్ హెూల్ ఫ్రీ ఏపీ (గుంతల రహిత ఆంధ్రప్రదేశ్) కార్యక్రమంలో భాగంగా శనివారం జిల్లా వ్యాప్తంగా రోడ్డు మరమ్మతు పనులకు శ్రీకారం చుట్టడం జరిగిందని జిల్లా కలెక్టర్ ఏ తమీమ్ అన్సారియా పేర్కొన్నారు. శనివారం ఉదయం సంతనూతలపాడు నియోజకవర్గం, సంతనూతలపాడు మండలం, మద్దులూరు గ్రామంలో మిషన్ పాట్ హెూల్ ఫ్రీ - ఎపి కార్యక్రమంలో భాగంగా జిల్లా కలెక్టర్ ఏ. తమీమ్ అన్సారియా, ఎమ్మెల్యే బి.ఎన్ విజయకుమార్ తో కలసి రోడ్డు పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి పాట్ హెూల్ ఫ్రీ రోడ్స్ అనే కార్యక్రమాన్ని అనకాపల్లిలో ప్రారంభించడం జరిగిందన్నారు. ముఖ్యమంత్రి ఇచ్చిన ఆదేశాల మేరకు రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాల్లో పాట్ హెూల్ ఫ్రీ క్యాంపెయిన్ జరుగుచున్నదని, అందులో భాగంగా ఈ రోజు సంతనూతలపాడు మండలం, మద్దులూరు గ్రామంలో రోడ్డు పనులను ప్రారంభించడం జరిగిందని కలెక్టర్ తెలిపారు. పంచాయతీ రాజ్ రోడ్లు, ఆర్ అండ్ బి రోడ్లు, మున్సిపల్ రోడ్లు , (తరువాయి 4లో...)

## రైతుల భాగస్వామ్యంతో సాగునీటి కాలువల్లో పూడికతీత పనులు

**వైసీపీ పాలనలో పనులు చేయకుండానే బిల్లులు చేసుకున్న పెద్దమనుషులు**
**సర్వేపల్లిలోని సాగునీటి ప్రాజెక్టులపై పగబట్టిన కాకాణి**
**ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి**

(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, నవంబర్ 2)

ఐదేళ్ల తర్వాత మళ్లీ పారుదల కాలువల్లో పనులు ప్రారంభమయ్యాయి. జిల్లా వ్యాప్తంగా రూ.27 కోట్లతో ఓ అండ్ ఎం పనులు చేపట్టారు. సర్వేపల్లి నియోజకవర్గంలోనూ రూ.9 కోట్ల విలువైన పనులు జరుగుతున్నాయని సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి అన్నారు. వైసీపీ ఐదేళ్ల పాలనలో ఓ అండ్ ఎం పనుల పేరుతో ఎక్కడా పార పెట్టకుండానే రూ.150 కోట్లకు పైగా బిల్లులు చేసుకున్నారన్నారు. ఇప్పుడు రూ.9 కోట్లతోనే దాదాపు నియోజకవర్గంలోని అన్ని సాగునీటి వ్యవస్థలను బాగు చేస్తున్నామన్నారు. ఒక్కో కోటికి 20 పనులను చేపడుతుంటే, వైసీపీ పాలనలో మాత్రం ప్యాకేజీలుగా మార్చుకుని తినేశారన్నారు. ఏ ఊరికి ఆ ఊరులో రైతులనే పనులు చేసుకోవాలని ప్రోత్సహిస్తున్నామన్నారు. గతంలో ఏ ఏ హెడ్డు కింద (తరువాయి 4లో...)



## డిఆర్‌సి సమావేశానికి నివేదికలు సిద్ధం చేయాలి

**జిల్లా కలెక్టర్ ఏ తమీమ్ అన్సారియా**



(షణ్ముఖ వెలుగు స్టాఫ్ రిపోర్టర్, ఒంగోలు, నవంబర్ 2)

జిల్లాలో చేపట్టిన ప్రాజెక్టు, వాటి ప్రస్తుత స్థితిగతులు, ప్రభుత్వం నుంచి కావాల్సిన ఆర్థిక సహాయాన్ని తెలియజేసేలా డి.ఆర్.సి. సమావేశానికి నివేదికలు సిద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ ఏ తమీమ్ అన్సారియా ఆదేశించారు. ఈ నెల 4వ వతేదీన జిల్లా ఇన్చార్జ్ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి అధ్యక్షతన డి.ఆర్.సి. సమావేశం ఉన్నందున శనివారం కీలకమైన శాఖల ఉన్నతాధికారులతో (తరువాయి 4లో...)



# రైతుల భాగస్వామ్యంతో సాగునీటి కాలువల్లో పూడికతీత పనులు







ఏ పనిని చూపి బిల్లులు చేసుకున్నారో రైతులతో పాటు ఎవరికీ తెలియదన్నారు. ఈ రోజు ఏ ఊరికి వెళ్లినా రైతులే భాగస్వాములై కోలాహల వాతావరణంలో పనులు చేసుకుంటున్నారన్నారు. రైతుల పర్యవేక్షణలో ఎంతో పారదర్శకంగా పనులు జరుగుతున్నాయన్నారు. వైసీపీ ప్రభుత్వంలో కాకాణి గోవర్ధన్ రెడ్డి సర్వేపల్లిలోని సాగునీటి ప్రాజెక్టులను భ్రష్టుపట్టించాడని సోమిరెడ్డి మండిపడ్డారు. కండలేరు ఎడమకాలువకు ఐదేళ్లు కరెంటు బిల్లు కట్టకుండా ప్రాజెక్టును మూలనపెట్టాడని ఆరోపించారు. సోమశిల దక్షిణ కాలువ పెండింగ్ పనులను అడ్డుకున్నాడని ఆరోపించారు. కమీషన్లు ఇవ్వలేదని దేగపూడి- బండేపల్లి కాలువ పనులు ఆపేశాడన్నారు. కాకాణి చేసిందేమైనా ఉందంటే..గ్రావెల్, మట్టి, ఇసుక, క్వార్ట్జ్ అక్రమంగా తవ్వుకోవడం, టోలుగేట్లు పెట్టి కలెక్షన్లు చేసుకోవడమేనని సోమిరెడ్డి విమర్శించారు.



# డిఆర్‌సి సమావేశానికి నివేదికలు సిద్ధం చేయాలి

కలెక్టర్ ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఆయా శాఖల ఆధ్వర్యంలో చేపట్టిన పనుల పురోగతిపై ఆరాతీశారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న శాఖలలో జరుగుతున్న పనులను పూర్తి చేయడానికి, ముఖ్యంగా వెలుగొండ ప్రాజెక్ట్ పునరావాసం, జగ్జీవన్ మిషన్, జిల్లాకు విత్తనాలు, ఎరువుల డిమాండ్ సరఫరా, ఇరిగేషన్ మరమ్మతులు, ఇతర నిర్మాణాలు, పెండింగ్ బిల్లులు, కొత్త ప్రతిపాదనలతో కూడిన వివరాలను సమగ్రంగా పొందుపరచాలని దిశా నిర్దేశం చేశారు. ఈ సమావేశంలో డి.ఆర్.ఓ. బి.చిన ఓబులేసు, సి.పి.ఓ. డి. వెంకటేశ్వర్లు, ఆర్ అండ్ బి. ఎస్.ఈ. దేవానందం, ప్రాజెక్ట్స్ ఎస్.ఈ. అబూత్ అలీం, ఇరిగేషన్ ఎస్.ఈ. వరలక్ష్మి, జిల్లా వ్యవసాయ అధికారి శ్రీనివాసరావు, ఉద్యాన అధికారి గోపీచంద్, ఏ.పి.ఎం.ఐ.పి. పి.డి. పి.వి.రమణ, డి.ఎం.హెచ్.ఓ. సురేష్ కుమార్, డి.సి. హెచ్.ఎస్. సూరిబాబు, జి.జి. హెచ్. సూపిరింటెండెంట్ దుర్గాదేవి, మార్కెటింగ్ ఏ.డి. ఉపేంద్ర, గనుల శాఖ డి.డి. రాజశేఖర్, పంచాయతీరాజ్, మత్స్యశాఖ, పట్టు పరిశ్రమ, డ్వామా, ఆర్.డబ్ల్యు.ఎస్., పబ్లిక్ హెల్త్ అధికారులు పాల్గొన్నారు.

# శ్రీగిరిలో ఆకాశ దీపం ప్రారంభం

ఆలూరు లక్ష్మీ కుమారి, ఆలయ అర్చకులు, వేద పండితులు, సిబ్బంది, భక్తులు ఆకాశ దీపోత్సవం కార్యక్రమంలో పాల్గొన్నారు.పాపమనే చీకట్లను పారద్రోలి జ్ఞానమనే పున్నెపు వెలుగును ప్రసాదించే మోక్ష తీరాలకు చేరువ చేసే ఆకాశ దీపానికి భక్తులు భక్తితో వెలిగించారు. కార్తీక మాసంలో ప్రతి రోజూ సాయంత్రం 6.30 గంటలకు శ్రీగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారి ఆలయంలో ఆకాశ దీపోత్సవం జరుగుతుందని ,భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని శ్రీవారి అనుగ్రహానికి పాత్రులు కావాలని ఆలయ నిర్వాహకులు కోరారు.



# రోడ్డు మరమ్మతు పనులకు శ్రీకారం







జాతీయ రహదారులకు సంబంధించి ఎక్కడెక్కడ గుంతలు పడి దెబ్బతిన్నాయో గుర్తించి రానున్న రెండు నెలల్లో ఒక మిషన్ మోడ్‌లో ఆ గుంతలకు మరమ్మతులు చేపట్టి పూర్తి చేసేలా చర్యలు తీసుకోవడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. ఆర్ అండ్ బి రోడ్ల కు సంబంధించి వంద పనులకు 13 కోట్ల రూపాయలు మంజూరు చేయడం జరిగిందని, ఈ పనులకు టెండర్స్ పిలిచి శనివారం నుంచి పనులు ప్రారంభించడం జరుగుతుందని కలెక్టర్ వివరించారు. అలాగే మరమ్మతులు చేపట్టాల్సిన పంచాయతీ రాజ్ రోడ్లను కూడా గుర్తించి రానున్న రెండు నెలల కాలంలో మిషన్ మోడ్‌లో ఆ పనులను కూడా చేపట్టి పూర్తి చేయడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. ఎమ్మెల్యే బి.ఎన్ విజయకుమార్ మాట్లాడుతూ ఈ రోజు రాష్ట్ర వ్యాప్తంగా గుంతలు పడి దెబ్బతిన్న ఆర్ అండ్ బి, పంచాయతీ రాజ్ రోడ్లన్నింటికి మరమ్మతులు చేపట్టాలన్న లక్ష్యంతో రాష్ట్ర ముఖ్యమంత్రి మిషన్ పాట్ హోల్ ఫ్రీ - ఎపి కార్యక్రమానికి ఈ రోజు శ్రీకారం చుట్టారన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఈ రోజు మద్దులూరు గ్రామంలో దెబ్బతిన్న రోడ్డును 20 లక్షల రూపాయలతో మరమ్మతు పనులు ప్రారంభించడం జరిగిందన్నారు. ఈ నియోజకవర్గంలోని చీమకుర్తి దగ్గర దెబ్బతిన్న రహదారిని కూడా కోటి పది లక్షల రూపాయలతో రోడ్డు మరమ్మతు పనులను రానున్న పది రోజుల్లో చేపట్టనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్ అండ్ బి ఎస్ఈ దేవానందం, ఆర్డిఓ లక్ష్మి ప్రసన్న, తహసిల్దార్ ఆదిలక్ష్మి, గ్రామ సర్పంచ్ శైలజ, ఈఈ గోపి నాయక్, మండల ప్రజాప్రతినిధులు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# 5న మున్సిపల్ దుకాణాల వేలం



**(షణ్ముఖ వెలుగు, మార్కాపురం మున్సిపాల్టీ, నవంబర్ 2)**

మార్కాపురంలో 10 షాపులు, 2 బ్యాంకులకు ఈనెల 5న ఉదయం 11 గంటలకు బహిరంగ వేలం నిర్వహించనున్నట్లు కమిషనర్ నారాయణరావు శనివారం ఒక్క ప్రకటనలో తెలిపారు. పట్టణ పరిధిలోని కొత్త మార్కెట్ పడమర వైపు, దక్షిణం వైపు, ఈ సేవా సెంటర్, పాత బస్టాండ్ పడమర వైపు, అయ్యప్ప స్వామి గుడి ఎదురు వైపు, పాత మార్కెట్ సెంటర్ తూర్పువైపు, ఈ షాపులకు బహిరంగ వేలం నిర్వహించనున్నట్లు కమిషనర్ వివరించారు.

# జగనన్న కాలనీల్లో భారీగా అక్రమాలు

## సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి






**(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, నవంబర్2)**

మనుబోలు మండలం మడమనూరులో జగనన్న కాలనీ లేఅవుట్‌ను సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సోమిరెడ్డి మాట్లాడుతూ మడమనూరులో జగనన్న కాలనీ పేరుతో ఏర్పాటు చేసిన లేఅవుట్‌లో 162 మందికి పట్టాలిచ్చారు, లబ్ధిదారుల్లో ఎక్కువ శాతం మంది అనర్హులేనన్నారు. పక్కనున్న మట్టితో లేఅవుట్ ను చదరం చేసి, లెవలింగ్‌కు ఎక్కడి నుంచో మట్టి తోలినట్టు చూపించి బిల్లులు చేసుకున్నారన్నారు. మూడేళ్లుగా జగనన్న లేడు..కాలనీ లేదు..ఇల్లు లేదు..వాకిలి లేదు. ఐదేళ్ల వైసీపీ పాలనలో జగనన్న కాలనీల పేరుతో ఇష్టారాజ్యంగా దోచుకున్నారని ఆరోపించారు. జిల్లాలో జరుగుతున్న విజిలెన్స్ విచారణలో ఇప్పటికే రూ.120 కోట్ల అవినీతి వెలుగులోకి వచ్చిందన్నారు. నాణ్యత విషయంలోనూ పరిశీలన జరిపితే మరో రూ.150 కోట్ల అవినీతి బయటపడుతుందని అంచనా వేస్తున్నారన్నారు. నాలుగు కాలాల పాటు పేదలు ఉండాల్సిన ఇళ్లలో ఇంత భారీ అవినీతి చోటుచేసుకోవడం బాధాకరమన్నారు. పేద ప్రజలకు ద్రోహం చేయడంతోనే ఈ రోజు 11 సీట్లకు పరిమితమై అనుభవిస్తున్నారని ఎమ్మెల్యే సోమిరెడ్డి గుర్తు చేశారు.

# ఒంగోలు వెళ్లి పెన్షన్ డబ్బులు అందజేత



**(షణ్ముఖ వెలుగు, కొనకనమిట్ల, నవంబర్ 2)**

మండలంలోని రేగుమానుపల్లి గ్రామ పంచాయితీ గుర్రాలమడుగు గ్రామానికి చెందిన యద్దనపూడి చెన్నమ్మ వితంతు పెన్షన్‌దారులు. ఇటీవల 3 రోజుల క్రితం అనారోగ్యానికి గురై ఒంగోలులో ఓ ప్రైవేట్ వైద్యశాలలో చికిత్స పొందుతున్న విషయం స్థానిక టీడీపీ నాయకుల ద్వారా తెలుసుకున్న డిజిటల్ అసిస్టెంట్ బోయజ్ ఒంగోలు వెళ్లి ఆమెకు పెన్షన్ డబ్బులు పంపిణీ చేశారు. విషయం తెలుసుకున్న స్థానిక టీడీపీ నాయకులు, ఉన్నతాధికారులు ఆయనను అభినందించారు.

# నూతన విద్యుత్ వీధి దీపాలు ఏర్పాటు



**(షణ్ముఖ వెలుగు, వెలిగండ్ల, నవంబర్ 2)**

మండలంలోని గుడిపాటిపల్లి గ్రామపంచాయతీ పరిధిలో నూతన విద్యుత్ దీపాలను సర్పంచ్ కటికల రిబ్కా వెంకటరత్నం ఆధ్వర్యంలో వార్డు సభ్యులు కటికల అశోక్ కుమార్ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా పంచాయతీ పరిధిలోని వీధి దీపాలు మరమ్మతులు నూతన దీపాలను ఏర్పాటు చేయడం జరిగిందని వాటి సభ్యులు కటికల అశోక్ తెలిపారు.

# డిఆర్సీలో దళిత సంక్షేమ నిధులపై చర్చించాలి

## కలెక్టర్ అకౌంటుకు రెండేళ్లుగా జమ కాని ఎస్సీ, ఎస్టీ ఇయర్ మార్క్ ఫండ్స్
## దళితుల భూమి సమస్యలు పట్టని కెఆర్సి డిప్యూటీ కలెక్టర్, తాసిల్దార్లు
## దళిత నేత నీలం నాగేంద్రరావు

**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, నవంబర్ 2)**
నవంబర్ 4న జరిగే ప్రకాశం జిల్లా డీడీఆర్సి సమావేశంలో దళిత సంక్షేమ నిధులపై ప్రజా ప్రతినిధులు చర్చించాలని దళిత హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షులు నీలం నాగేంద్రరావు డిమాండ్ చేశారు. శనివారం ఒంగోలులోని తన కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో నాగేంద్ర మాట్లాడుతూ, జిల్లా పరిషత్, మండల పరిషత్, మున్సిపాలిటీల నుంచి ఎస్సీ , ఎస్టీ ఇయర్ మార్క్ ఫండ్స్ కలెక్టర్ అకౌంటుకు జామ కాలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. అధికారుల్లో దళితులు పట్ల వివక్ష నిర్లక్ష్యంగా మారి ఇయర్ మార్క్ ఫండ్స్ సాక్షాత్తూ కలెక్టరు అకౌంట్ కే బదిలీ చేయకుండా అడ్డు పడుతోందన్నారు. గతంలో కలెక్టర్ దగ్గర ఉండే ఈ నిధులతో జిల్లాలోని ఎస్సీ, ఎస్టీ పేదలకు అత్యవసర సహాయం చేసిన ఘటనలు అనేకం ఉన్నాయన్నారు. ఎస్సీ, ఎస్టీ కేసుల్లో బాధితులకు ఐదు కోట్ల రూపాయల రిలీఫ్ చెల్లించాల్సి ఉండగా, ప్రభుత్వం కేవలం 55 లక్షల రూపాయలు విడుదల చేసిందని, ప్రజా ప్రతినిధులు 4.5 కోట్ల రూపాయల రిలీఫ్ నిధుల విడుదల చేయించాలన్నారు. ప్రభుత్వం విడుదల చేసిన 55.61 లక్షల రూపాయలతో 2021లో ఎఫ్ఐఆర్ నమోదైన మొత్తం కేసులకు



కూడా రిలీఫ్ చెల్లించే పరిస్థితి లేదన్నారు. హత్య, బలవన్మరణం వంటి అత్యంత ప్రాధాన్యత ఇవ్వాల్సిన కేసుల్లో కూడా, బాధితులకు రిలీఫ్ ఇవ్వటం లేదన్నారు. హత్య జరిగిన ఏడు రోజుల లోపే రిలీఫ్ ఇవ్వాల్సి ఉంటే, నెలలు, సంవత్సరాలు గడుస్తున్నా తూమాటి చెన్నమ్మ హత్య కేసులో రిలీఫ్ ఇవ్వలేదన్నారు. జిల్లాలో దళితుల భూమి సమస్యలు పెరుగుతున్నాయని, ఎస్సీ ఎస్టీలు సంవత్సరాల తరబడి తాసిల్దార్ ఆర్డీవో కలెక్టరేట్ కార్యాలయం చుట్టూ తిరుగుతున్నారన్నారు. పిసిపల్లి మండలం పెదఅలవలపాడు రెవెన్యూ గ్రామంలో వైసీపీ నాయకులు ఆక్రమించడంతో తలెత్తిన ఎస్సీల భూమి సమస్య ప్రభుత్వం మారినా పరిష్కారం కాలేదన్నారు. దళితుల భూ సమస్యల పరిష్కారం కోసం ఏర్పాటు చేయబడ్డ కోనేరు రంగారావు కమిషన్ డిప్యూటీ కలెక్టర్, తహసిల్దార్లు ఎస్సీ ఎస్టీల సమస్యల్ని వారి కర్మకు వదిలి, ఇతర పనులు చేస్తున్నారని నాగేంద్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత కూడా ఎస్సీ ఎస్టీలకు దాడులు ఆగలేదని, ఎస్సీ ఎస్టీ కేసులు నమోదు చేయకుండా, ఎస్సీ ఎస్టీలకు దాడులు జరగటం లేదని కలరింగ్ ఇచ్చేందుకు ప్రభుత్వం ప్రయత్నించడం సిగ్గుచేటన్నారు.

# నవంబర్ 11న మాదిగల ఆత్మీయ సభను జయప్రదం చేయండి

## ఎమ్మార్పీఎస్ నాయకులు జెపి రాజు మాదిగ

**(షణ్ముఖ వెలుగు, కనిగిరి టౌన్, నవంబర్ 2)**
కనిగిరి నియోజకవర్గంలోని వెలిగండ్ల మండలం వెదుల్ల చెరువు గ్రామంలో వెలిగండ్ల మండల ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు గూడూరు శేఖర్ మాదిగ కుమ్మరి కుంట రాజు మాదిగ ఆధ్వర్యంలో శనివారం కరపత్రిక ఆవిష్కరించడం జరిగింది. ఈ కార్యక్రమానికి కనిగిరి నియోజకవర్గ ఎమ్మార్పీఎస్ కో ఇన్చార్జ్ జేపీ రాజు మాదిగ ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ ఉద్యమంలో మా గ్రామము నియోజకవర్గానికి ఒక ఆదర్శ గ్రామంగా నిలిచిందన్నారు. కావున వారికి మందకృష్ణ మాదిగ తరపున సామాజిక ఉద్యమ నమస్కారాలు. దండోరా మాదిగల ఆత్మీయ సమ్మేళన సభ నవంబర్ 11వ తేదీన సోమవారం సాయంత్రం ఒంగోలు నగరంలో జరగబోతుందన్నారు. ఎమ్మార్పీఎస్ ఉద్యమానికి 1994లో పురుడు పోసుకున్న ఉద్యమాల పురిటి గడ్డ ప్రకాశం జిల్లా గడ్డ మీదకు వర్గీకరణ విజయసారధిగా మందకృష్ణ మాదిగ రాబోతున్న సందర్భంగా సిఎస్‌పురం మండలంలోని పలు గ్రామాల్లో కరపత్రిక ఆవిష్కరణ చేయడం జరిగిందన్నారు. మాదిగల ఉపకులాల బిడ్డలకు వందేళ్ళ బంగారు భవిష్యత్తుకు 30 ఏళ్ల 1994-2024 మధ్య తమ పోరాట ఫలితంగా సుప్రీంకోర్టు ఏడుగురు సభ్యుల రాజ్యాంగ ధర్మాసనం ఇచ్చిన సంచల తీర్పు ద్వారా ఎస్సీ వర్గీకరణ సాధించి మొట్టమొదటిగా ఒంగోలు నగరానికి విచ్చేయుచున్న వర్గీకరణ పోరాట వీరుడు మంద కృష్ణ మాదిగకు అపూర్వ జన స్వాగతం పలకటానికి ఒంగోలు నగరంలోని అద్దంకి బస్టాండ్ సెంటర్ నుంచి సాయంత్రం మూడు గంటలకు వేలాదిగా చేరుకోవాలని కోరారు. అక్కడ నుండి విజయోత్స ర్యాలీ ప్రారంభమవుతుందన్నారు. వేలాదిగా పాల్గొని ఆత్మీయ సమ్మేళనంను విజయవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు తగరం ఏసు మాదిగ, కాటిపోగు బర్నయ్య మాదిగ, చాగలమరి రవి మాదిగ, తగరం పౌల్ రాజు మాదిగ, తగరం పిచ్చయ్య మాదిగ, తగరం బర్నబాస్ మాదిగ, జె లాభాన్ మాదిగ, తగరం ఏ షేవ్, తాటి పోగు బాబు, తగరం నాగేష్, తగరం దేవయ్య, తగరం ఆశీర్వాదం, ఏజ్ గేల్, జె సైమన్, సిహెచ్ ఎజ్రా, సిహెచ్ యేహోహేన్, తగరం ప్రభుదాస్, తగరం యాకూబ్, జె రవి, తగరం యేసు రత్నం, జె యేసయ్య, జై చిన్నయ్య, జొన్నలగడ్డ దేవయ్య, జొన్నలగడ్డ ప్రభుదాస్, తగరం ఆశీర్వాదం, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.



# కొండేపల్లి రోడ్డులోని స్థలంపై పుకార్లు నమ్మవద్దు

## ప్రజలకు మార్కాపురం అధికారుల సూచన




**(షణ్ముఖ వెలుగు, మార్కాపురం ఇన్‌ఛార్జి, నవంబర్ 2)**
మార్కాపురం మున్సిపాలిటీ పరిధిలోని మార్కాపురం కొండేపల్లి రోడ్ లోని సర్వే నెం.343ఏ నందలి 224.79 చ.మీ విస్తీర్ణం గల స్థలము విషయమై గత కొన్ని రోజులుగా మార్కాపురం పట్టణంలో వివధ రకాల పుకార్లు వ్యాపించినందున, ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు మార్కాపురం డీఎస్పీ నాగరాజు, సీఐ సుబ్బారావు, మార్కాపురం మున్సిపల్ కమీషనర్ నారాయణరావుతో కలసి సదరు స్థలంను శనివారం సందర్శించారు. డీఎస్పీ మాట్లాడుతూ అక్కడ ఉన్న హిందూ, ముస్లిం మత పెద్దలతో మాట్లాడగా వారు ఆ స్థలములో ఏ విధమైన ప్రార్థనా మందిరములు, ఇతర కట్టడములు చేయబోమని, ఆ స్థలముతో వారికి ఎలాంటి సంబంధము లేదని తీర్మానించి తెలిపారు. సదరు స్థలము విషయంలో ఎవరూ ఏ విధమైన ఆందోళనలు చెందవద్దని, ఆ స్థలమును ప్రభుత్వేతర కార్యక్రమాలకు కాకుండా, కేవలం మార్కాపురం మునిసిపాలిటి ఆధీనములో అన్ని వర్గాల ప్రజలకు ఉపయోగపడే విధముగా చూడగలమని అధికారులు మార్కాపురం పట్టణంలోని ప్రజలకు సూచించారు. దీనికి సంబంధించి ఎలాంటి పుకార్లను నమ్మవద్దని మార్కాపురం పోలీస్ వారు, మున్సిపల్ అధికారులు మార్కాపురం పట్టణ ప్రజలకు తెలిపారు.

# ప్రాజెక్టుల స్థితిగతులపై సమీక్ష

## ప్రభుత్వం నుంచి కావాల్సిన ఆర్థిక సహాయాన్ని తెలిసేలా
## డిఆర్‌సి సమావేశానికి నివేదికలు సిద్ధం చేయాలి
## అధికారులకు సూచించిన జిల్లా కలెక్టర్ ఏ తమీమ్ అన్సారియా

**(షణ్ముఖ వెలుగు, నాగులుప్పలపాడు, నవంబర్ 2)**
జిల్లాలో చేపట్టిన ప్రాజెక్టు, వాటి ప్రస్తుత స్థితిగతులు, ప్రభుత్వం నుంచి కావాల్సిన ఆర్థిక సహాయాన్ని తెలియజేసేలా డి.ఆర్.సి. సమావేశానికి నివేదికలు సిద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా ఆదేశించారు. ఈ నెల 4వ వతేదీన జిల్లా ఇన్చార్జ్ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి అధ్యక్షతన డి.ఆర్.సి. సమావేశం ఉన్నందున శనివారం కీలకమైన శాఖల ఉన్నతాధికారులతో కలెక్టర్ ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఆయా శాఖల ఆధ్వర్యంలో చేపట్టిన పనుల పురోగతిపై ఆరాతీశారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న శాఖలలో జరుగుతున్న పనులను పూర్తి చేయడానికి, ముఖ్యంగా వెలుగొండ ప్రాజెక్ట్ పునరావాసం, జగ్జీవన్ మిషన్, జిల్లాకు విత్తనాలు, ఎరువుల డిమాండ్ సరఫరా, ఇరిగేషన్ మరమ్మతులు, ఇతర నిర్మాణాలు, పెండింగ్ బిల్లులు, కొత్త ప్రతిపాదనలతో కూడిన వివరాలను సమగ్రంగా పొందుపరచాలని దిశా నిర్దేశం చేశారు. ఈ సమావేశంలో డి.ఆర్.ఓ. బి.చిన ఓబులేసు, సి.పి.ఓ. డి. వెంకటేశ్వర్లు, ఆర్ అండ్ బి. ఎస్.ఈ. దేవానందం, ప్రాజెక్ట్స్ ఎస్.ఈ. అబూత్ అలీం, ఇరిగేషన్ ఎస్.ఈ. వరలక్ష్మి, జిల్లా వ్యవసాయ అధికారి శ్రీనివాసరావు, ఉద్యాన అధికారి గోపీచంద్, ఏ.పి.ఎం.ఐ.పి. పి.డి. పి.వి.రమణ, డి.ఎం.హెచ్.ఓ. సురేష్ కుమార్, డి.సి. హెచ్.ఎస్. సూరిబాబు, జి.జి. హెచ్. సూపిరింటెండెంట్ దుర్గాదేవి, మార్కెటింగ్ ఏ.డి. ఉపేంద్ర, గనుల శాఖ డి.డి. రాజశేఖర్, పంచాయతీరాజ్, మత్స్య శాఖ, పట్టు పరిశ్రమ, డ్వామా, ఆర్.డబ్ల్యు.ఎస్., పబ్లిక్ హెల్త్ అధికారులు పాల్గొన్నారు.

# పేద విద్యార్థుల అభివృద్ధే రజక విద్యా సేవా సంక్షేమ సంఘం లక్ష్యం

**(షణ్ముఖ వెలుగు, మార్కాపురం ఇన్‌ఛార్జి, నవంబర్ 2)**
నవంబర్ 2 రజక విద్యా సేవా సంక్షేమ సంఘ ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల అధ్యక్షుడు దేవలూటి శంకర్ ఆంధ్రప్రదేశ్, తెలంగాణలో గత కొన్నేళ్లుగా ఉపాధ్యాయులు నిరుపేద కుటుంబాలు అభివృద్ధి చెందాలంటే కేవలం విద్య వల్లనే అది సాధ్యమవుతుందని గమనించి రజక వృత్తిదారుల వారి కుటుంబాలకు చెందిన పేద విద్యార్థులకు ఉన్నత విద్యా అవకాశాలు కల్పించి అభివృద్ధి చెందే దిశ వారికీ ప్రోత్సహక బహుమతులను అందిస్తుందని తెలిపారు. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో గత ఉన్నత విద్య అవకాశాలు కల్పించి అభివృద్ధి చెందే దిశగా వారికి ప్రోత్సాహక బహుమతులు అందింస్తున్నామని, కొన్నేళ్లుగా ప్రభుత్వ పాఠశాలలో పదో తరగతిలో ప్రతిభ మెరిట్, ఆధారంగా మంచి మార్కులు సాధిస్తున్న రజక, పేద, తల్లి లేదా తండ్రి లేని విద్యార్థుల అండ్ తెలంగాణ రాష్ట్రాలలో పేద విద్యార్థులకు అట్టడుగునా రజక కుటుంబాల విద్యార్థిని , విద్యార్థుల బంగారు భవిష్యత్తు కోసం, వారి అభ్యున్నతి కోసం పాటుపడే విధంగా తల్లిదండ్రులు లేని వారి విద్యోన్నతి కోసం మరియు సంక్షేమం కోసం, తదితర విద్యా సేవాకార్యక్రమాలు చేస్తున్నట్లు వారి సహాయ సహకారాలను సహృదయంతో అందించాలని దేవలూటి శంకర్ తెలిపారు. వివిధ డిపార్ట్మెంట్స్ ఉద్యోగస్తులు , ఉపాధ్యాయుల, పెన్షనర్స్ ఆధ్వర్యంలో రజక విద్యా సేవా సంక్షేమ సంఘం తరుపున అనేక సేవా కార్యక్రమాలు చేయబోతునట్లు ప్రతి ఒక్కరూ వారి సహాయ సహకారాలను అందించాలని దేవలూటి శంకర్ తెలిపారు. అందిస్తున్నామని ఇక నుండి కూడా తమ సేవలను రెండు తెలుగు రాష్టాలలో విస్తరింపస్తామని ఉమ్మడి తెలుగు రాష్టాల అధ్యక్షులు దేవలూటి శంకర్ ఒక ప్రకటన తెలిపారు. రజకులు అనేక ప్రాంతాలలో, జిల్లాలలో, వెనుకబడి ఉన్నారని తల్లిదండ్రులు లేని పిల్లలు పేదరికం కారణంగా ఉన్నత విద్యలు చదవలేకపోతున్నారని ఆవేదన వ్యక్తం చేసారు.అటువంటి విద్యార్థుల కీ మా సంస్థ చేయూతని అందిస్తుందని పూర్తి సమాచారం కోసం 8096646072, 6304330529 నంబర్‌లను సంప్రదించాలన్నారు.

# చిన్న దోర్నాలలో అర్ధరాత్రి దొంగలు హల్ చల్





**(షణ్ముఖ వెలుగు, పెద్ద దోర్నాల, నవంబర్ 2)**
మండలంలోని చిన్న దోర్నాల గ్రామంలోని అర్ధరాత్రి దొంగలు హల్ చల్ చేశారు. శుక్రవారం అర్ధరాత్రి గ్రామంలోని రెండు గృహాల్లో దొంగలు చోరీకి పాల్పడ్డారు. పసుపుల కోటేశ్వరరావు కుటుంబం ఫంక్షన్ కి వేరే ఊరికి వెళ్లగా ఇంట్లో ఎవరు లేని సమయం చూసి దొంగలు ఇంటి తాళాలు, బీరువా తాళాలు పగులగొట్టి ఒక ఉంగరం - మూడు జతల మాటీలు, రెండు వెండి ఉంగరాలు చోరీ చేశారు. అలాగే ఎదురుగా ఉన్న పొదిలి అనంతరాయుడు ఇంట్లో ఇంటి తాళాలు, బీరువా తాళాలు పగులగొట్టి ఒక ఉంగరం - ఒక జత కమ్మలు, దొంగతనం తీసుకెళ్లారు. ఇంటి లోపల దుస్తులను చెల్లా చెదురుగా పడేశారు. శనివారం ఉదయం గమనించిన గ్రామస్తులు పోలీసులకు సమాచారం అందించడంతో దోర్నాల పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని ఆ రెండు ఇళ్ళను పరిశీలించారు. ఒకే రోజు రెండు గృహాల్లో దొంగతనం జరగడంతో గ్రామ ప్రజలు బిక్కుబిక్కుమంటూ భయపడుతున్నారు. అని చిన్న దోర్నాల గ్రామస్తులు పోలీసులకు తెలిపారు.

# ఒంగోలు ఎంపీ మాగుంట పర్యటన వివరాలు



**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, నవంబర్ 2)**
ఒంగోలు ఎంపీ మాగుంట పర్యటన వివరాలు ఆయన కార్యాలయం తెలిపింది. ఈ నెల 4వ తేదీన ఉదయం 8గంటలకు ఒంగోలులో మాగుంట కార్యాలయంలో ప్రజలకు అందుబాటులో ఉంటారు. ఉదయం 10 గంటలకు ఒంగోలులో ప్రకాశం భవనంలోని కలెక్టర్ కాన్ఫరెన్స్ హాలులో ప్రకాశం జిల్లా ఇంచార్జి మంత్రి, రాష్ట్ర దేవాదాయ, ధర్మాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి అధ్యక్షతన జరిగే జిల్లా సమీక్షా మండలి సమావేశంలో పాల్గొంటారు. మధ్యాహ్నం 2 గంటలకు ఒంగోలులో మాగుంట కార్యాలయంలో ప్రజలకు అందుబాటులో ఉంటారు.

# మాత అన్నపూర్ణేశ్వరి దేవాలయంలో మహా అన్నదానం ప్రారంభం



**(షణ్ముఖ వెలుగు, మాచర్ల టౌన్, నవంబర్ 2)**

మాచర్ల పట్టణంలోని సొసైటీ కాలనీలో వేంచేసి ఉన్న శ్రీ మాతా అన్నపూర్ణేశ్వరి అమ్మవారి దేవాలయంలో శనివారం నుండి మహా అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. మాచర్ల శాసనసభ్యులు జూలకంటి బ్రహ్మానందరెడ్డి మహా అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. అంతకుముందు ఆలయానికి చేరుకున్న ఎమ్మెల్యే జూలకంటికి ఆలయ కమిటీ సభ్యులు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. వేద పండితులు ఆలయ ప్రాంగణంలో వేద ఆశీర్వచనాలు అందజేసి అమ్మవారి తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఆలయ ప్రాంగణంలో ఉన్న ఉప ఆలయాల గురించి ప్రతినిత్యం జరిగే కార్యక్రమాల గురించి భక్తి నివేదనాల గురించి వేద పండితులు ఎమ్మెల్యే బ్రహ్మానందరెడ్డికి వివరించారు. అనంతరం మహా అన్నదాన కార్యక్రమాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు.

# ప్రజల సంక్షేమం, అభివృద్ధి కూటమి ప్రభుత్వం లక్ష్యం

### ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్‌రావు



**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, నవంబర్ 2)**

ప్రజల సంక్షేమం అభివృద్ధి లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పని చేస్తుందని ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్‌రావు అన్నారు. నగరంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను కావూరి భాస్కర్ రెడ్డికి రూ. 1,28,738, కొణిదల కోటేశ్వరి రూ. 23,400, కటారి శ్రీనివాసులు రూ. 70,748, జాలిపల్లి సుభాషిని రూ. 37,398, దండూరి సునీత రూ. 45,000, మండవ గణేష్ రూ. 65,280 నగదు చెక్కులను బాధితులకు అందజేశారు. ఈ సందర్భంగా దామచర్ల మాట్లాడుతూ గత నాలుగు నెలల నుండి 71 మంది దరఖాస్తు చేసుకున్నారని అందులో కొంతమందికి లక్ష రూపాయలు చొప్పున రావటం జరిగిందని అన్నారు. కూటమి ప్రభుత్వం పేదల ఆరోగ్యం కోసం కృషి చేస్తుందని ఎవరైనా అత్యవసర సమయంలో సీఎం ఫండ్ రిలీఫ్ కోసం దరఖాస్తు చేసుకుంటే ఎల్‌ఓసి ద్వారా కూడా తొందరలో ఆసుపత్రి ఖర్చులకు అయ్యే నిధులను సమకూరుస్తామని వారు తెలిపారు.

# అంకయ్య కృషిని కొనియాడిన నేతలు



**(షణ్ముఖ వెలుగు, నాగులుప్పలపాడు, నవంబర్ 2)**

దళిత సంఘాల ఐక్య వేదిక ఆధ్వర్యంలో నాగులుప్పలపాడు మండలం చిర్వానప్పలపాడు గ్రామంలో క్రీస్తు శేషులు మేడికొండ అంకయ్య ప్రథమ జ్ఞాపకార్థం పాల్గొని నివాళులర్పించిన దళిత సంఘాల నాయకులు చప్పిడి వెంగళరావు, దళిత సంఘాలకు అంకయ్య చేసిన కృషిని తెలిపారు. ఈ కార్యక్రమంలో జగన్నాథం, మురళి, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# ఎస్సీలకు ప్రత్యేక బడ్జెట్ ద్వారా నిధులు కేటాయించాలి

## గత వైసీపీ ప్రభుత్వ హయాంలో నిధులు కేటాయించడంలో జాప్యం

## కూటమి ప్రభుత్వంలో అలా జరగకుండా చేయాలి

### కొమ్ము సుజన్ మాదిగ



**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, నవంబర్ 2)**

నవంబర్‌లో జరిగే అసెంబ్లీ సమావేశాల్లోనే, ఎస్సీలకు ప్రత్యేక బడ్జెట్ కేటాయించాలని మాదిగ సంక్షేమ పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు కొమ్ము సుజన్ మాదిగ అన్నారు. శనివారం ఒంగోలులోని కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ, గత వైసిపి ప్రభుత్వం పరిపాలన ఐదేళ్లు ఎస్సీల సంక్షేమంకు ప్రత్యేక నిధులు కేటాయించడంలో ఆ ప్రభుత్వం విఫలం అయిందని దుయ్యబట్టారు. 2014- 19 ఆర్థిక సంవత్సరంలో జీవో నెంబర్ 25 ద్వారా సంక్షేమ రంగాల్లో, జనాభా దామాషా ప్రకారం నిధులు, విధులు. ఆయా వర్గ ప్రజలకు అందించిన విధంగానే ఇప్పటి టిడిపి కూటమి ప్రభుత్వం కూడా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో, ఎస్సీల సంక్షేమంకు ప్రత్యేక నిధులు కేటాయించాలని తెలియజేశారు. ఎస్సీలలో ఉప కులాలతో కలిపి ఉన్న ఉమ్మడి జాబితాలలో ఉన్న జనాభా దామాషా ప్రకారం, సంక్షేమ పథకాలను అందించాలని సుజన్ తెలియజేసారు. ఎన్డీఏ కూటమి ప్రభుత్వం ఏర్పడి 120 రోజులు దాటుతున్నప్పటికీ, ఎస్సీల అభివృద్ధి పై ప్రత్యేక కార్యచరణ రూపొందించటంలో జాప్యం జరిగిందని, సత్వరమే వచ్చే అసెంబ్లీ సమావేశాల్లోనే ఎస్సీల సంక్షేమం కొరకు ప్రత్యేక నిధులు కేటాయించాలన్నారు. ఎన్నికల్లో హామీ ఇచ్చిన విధంగానే పాత పద్ధతిలో ఎస్సీ కార్పొరేషన్లను బలోపేతనం చేసి, వారికి ప్రత్యేక బడ్జెట్ కేటాయింపులు జరిపి దళిత నిరుద్యోగ యువతీ యువకులకు సబ్సిడీ రుణాలను, అదేవిధంగా ఎన్ ఎస్ ఎఫ్ డి సి ,ఎన్ ఎస్ కే ఎఫ్ డి సి రుణాలను కూడా అమలయ్యే విధంగా తక్షణ చర్యలు చేపట్టాలని ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో త్యాగరాజు, బాలాజీ, రాజేష్, శేషారావు, యేసోబు తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి ఒక్కరి మదిలో చెదరని జ్ఞాపకం గౌతమ్

## మాజీ ఎంపీ మేకపాటి

## బ్రాహ్మణపల్లిలో గౌతమ్‌రెడ్డి జయంతి వేడుకలు





**(షణ్ముఖ వెలుగు, మర్రిపాడు, నవంబర్ 2)**

ప్రజాక్షేత్రంలో ప్రజలకు అందించిన సేవలతో ప్రతి నాయకుడు వారికి గుర్తిండిపోతారని, అయితే మా మేకపాటి గౌతమ్ ప్రజల కష్టసుఖాల్లో పాలుపంచుకుని ప్రతి ఒక్కరి ప్రేమాభిమానాలకు పాత్రుడై అందరి మదిలో చెదరని జ్ఞాపకంగా నిలిచిపోయారని, నెల్లూరు పార్లమెంట్ మాజీ సభ్యులు మేకపాటి రాజమోహన్ రెడ్డి అన్నారు. దివంగత మంత్రి మేకపాటి గౌతమ్ రెడ్డి జయంతిని పురస్కరించుకుని మర్రిపాడు మండలం బ్రాహ్మణపల్లిలోని మేకపాటి నివాసంలో కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆత్మకూరు, ఉదయగిరి నియోజకవర్గాల నుంచే కాక జిల్లా నలుమూలల నుంచి వైఎస్సార్సీపీ నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు, మేకపాటి అభిమానులు పాల్గొని గౌతమ్ రెడ్డి చిత్రపటానికి నివాళులు అర్పించారు. అనంతరం మాజీ ఎంపీ మేకపాటి రాజమోహన్ రెడ్డి, ఆత్మకూరు మాజీ ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్ రెడ్డి, ఉదయగరి నియోజకవర్గ సమన్వయకర్త మేకపాటి రాజగోపాల్ రెడ్డిలు కేక్ కట్ చేసి కార్యకర్తలకు, అభిమానులకు పంచి పెట్టారు. ఈ సందర్భంగా కార్యకర్తలు జోహార్ గౌతమన్న అంటూ నినాదాలు చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ దివంగత మంత్రి మేకపాటి గౌతమ్ రెడ్డి ఆత్మకూరు నియోజకవర్గ అభివృద్ధి కోసం ఎన్నో కార్యక్రమాలు చేపట్టారని, ప్రజల అభిమానాన్ని చొరగొన్న ఆయన మరుపురాని నేతగా నిలిచిపోయారన్నారు. రాజకీయాల్లో హుందాగా నిలిచిన ఆయన రాజమోహన్ రెడ్డికి ధీటుగా గౌతమ్ రెడ్డి ఉండేవారన్న విషయాన్ని గుర్తు చేసుకున్నారు. రానున్న రోజుల్లో గౌతమ్ రెడ్డి ఆశయాల కోసం అహర్నిశలు కృషి చేస్తామని, ఆత్మకూరు నియోజకవర్గంలో ప్రజలకు అవసరమైన అభివృద్ధికి తమ వంతు సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు దివంగత మంత్రి గౌతమ్ రెడ్డితో తమకున్న అనుబంధాన్ని గుర్తు చేసుకున్నారు.

# ఉలవపాడు నేషనల్ హైవేపై 3 ఇసుకలోడు టిప్పర్లు పట్టివేత

### ఉలవపాడు ఎస్ఐ కె అంకమ్మ



**(షణ్ముఖ వెలుగు, ఉలవపాడు, నవంబర్ 2)**

ఉలవపాడు మండల పరిధిలోని నేషనల్ హైవే పై శనివారం తెల్లవారు జామున సుమారు నాలుగున్నర గంటల సమయంలో ఇసుక లోడుతో ఉన్న మూడు టిప్పర్లు నెల్లూరు వైపు నుండి ఒంగోలు వైపు వెల్లు తుండగా ఉలవపాడు ఎస్ఐ కె. అంకమ్మ తమ సిబ్బందితో రాజుపాలెం జంక్షన్ వద్ద గమనించి వాటిని ఆపి వాటి వద్ద ఎటువంటి డాక్యుమెంట్లు లేకుండా ఇసుకను రవాణా చేస్తున్నట్లుగా గుర్తించి వాటిని పోలీస్ స్టేషన్ కు తీసుకువచ్చి తదుపరి చర్య నిమిత్తం ఏడి మైన్స్ ఒంగోలు వారికి వ్రాతపూర్వకంగా తెలియజేయడం జరిగింది. ఈ తనిఖీలో ఉలవపాడు ఎస్ఐ కె అంకమ్మ, తోటి పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రజలు సాఫీగా ప్రయాణం చేయడమే మిషన్ పాట్ హోల్ ఫ్రీ ఏపీ ఉద్దేశ్యం

## - కార్యక్రమాన్ని ప్రారంభించిన మంత్రి ఆనం - ఆత్మకూరు నియోజకవర్గంలో రూ.3.47 కోట్లతో 15 ఆర్ అండ్‌బీ రోడ్డు పనులకు శ్రీకారం



**(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, చేజర్ల, నవంబర్ 2)**

చేజర్ల మండలం మాముడూరు గ్రామం గిరిజన కాలనీలో సిమెంటు రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన చేసి గుంతల రహిత ఆంధ్ర ప్రదేశ్ (మిషన్ పాట్ హోల్ ఫ్రీ ఏపీ) కార్యక్రమాన్ని మంత్రి ఆనం రామనారాయణరెడ్డి ప్రారంభించారు. స్థానిక ప్రజా ప్రతినిధులు, అధికారులు మంత్రికి ఘన స్వాగతం పలికారు. మాముడూరు గ్రామంలో రోడ్ షో నిర్వహించి ప్రజలను ఉద్దేశించి మంత్రి మాట్లాడారు. ఆత్మకూరు నియోజకవర్గంలో రూ.3.47 కోట్లతో 15 ఆర్ అండ్ బి రోడ్డు పనులకు నేటి నుంచి శ్రీకారం చుట్టి ప్రారంభించినట్లు మంత్రి తెలిపారు. వచ్చే మార్చి 31 లోగా ఆత్మకూరు నియోజకవర్గం లో 70 కోట్లతో పంచాయతీరాజ్, ఆర్ అండ్ బి రహదారుల మరమ్మత్తు పనులు పూర్తి చేసేందుకు చర్యలు చేపట్టామన్నారు. గత ప్రభుత్వం ఐదేళ్లలో ధ్వంసం చేసిన రోడ్లను మనకు ఆస్తిగా ఇచ్చి వెళ్ళింది. అటువంటి రోడ్లను బాగు చేయడానికి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు శ్రీకారం చుట్టడం శుభపరిణామమన్నారు. ఏ ఒక్క రోడ్డుపై కూడా గుంతలు లేకుండా ప్రజలందరూ సాఫీగా ప్రయాణం చేయడమే గుంతల రహిత ఆంధ్ర ప్రదేశ్ కార్యక్రమ ప్రధాన ఉద్దేశమని మంత్రి ఆనం స్పష్టం చేశారు. వచ్చే ఆర్థిక సంవత్సరం నుంచి నూతన రహదారుల నిర్మాణాన్ని మొదలు పెడతామని మంత్రి ఆనం తెలిపారు.



# అబ్దుల్ మస్తాన్‌ను పరామర్శించిన ఎమ్మెల్సీ పర్వతరెడ్డి చంద్రశేఖర్‌రెడ్డి



**(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, నవంబర్ 2)**

ఇటీవల గుండె సంబంధిత అనారోగ్యానికి గురై మెరుగైన చికిత్స తీసుకొని ఇంటికి చేరుకున్న వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు అబ్దుల్ మస్తాన్‌ను నెల్లూరు జెండావీధి లోని వారి నివాసంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నెల్లూరు నగర నియోజకవర్గ ఇంచార్జ్ ఎమ్మెల్సీ పర్వతరెడ్డి చంద్రశేఖర్‌రెడ్డి పరామర్శించారు. ఈ సందర్భంగా అబ్దుల్ మస్తాన్ ఆరోగ్య పరిస్థితి గురించి ఆయన అడిగి తెలుసుకున్నారు. అబ్దుల్ మస్తాన్ త్వరగా కోలుకోవాలని, తనకు పూర్తి అండగా ఉంటానని ఎమ్మెల్సీ పర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి తెలుపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ చంద్రశేఖర్‌రెడ్డి వెంట వైసిపి మైనార్టీ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఖలీల్ అహ్మద్, స్థానిక కార్పొరేటర్ కరిముల్లా , వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# పారిశుద్ధ్య విభాగంలో పనిచేస్తున్న మేస్త్రిని కొనసాగించాలి

## నిరసన చేపట్టిన కార్మికులు




**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, నవంబర్ 2)**

పారిశుద్ధ్య విభాగంలో పనిచేస్తున్న మేస్త్రిని కొనసాగించాలని కార్మికులు నిరసన కార్యక్రమం చేపట్టారు. యూనియన్ గౌరవ అధ్యక్షులు టి.మహేష్ మాట్లాడుతూ నగరపాలక సంస్థ నందు 15 సంవత్సరాల నుండి పార్శిది విభాగంలో మేస్త్రులుగా విధులు నిర్వహిస్తున్నారు. కార్మికులపై రాజకీయ వేధింపులు కారణంగా పారిశుద్ధ్యం కార్మికు విభాగంలో పనిచేస్తున్న మేస్త్రిలు అధిక సంఖ్యలో ఉన్నారని.మేస్త్రి వ్యవస్థ రద్దు చేస్తున్నామని. గత అక్టోబర్ నెల మాసం నుంచి మేస్త్రిలుగా నిధులు నిర్వహిస్తున్న మాస్టర్ వేయకుండా వేతనాలు ఆపడం జరిగింది. ఇలాంటి చర్యలపై జిల్లా అధికారులు వెంటనే చర్యలు తీసుకోవాలని, ఇక్కడున్న ప్రజాప్రతినిధులు, అధికారులు వెంటనే జోక్యం చేసుకొని పారిశుద్ధ్య విభాగంలో పనిచేస్తున్న వారికి గుర్తింపు కార్డులు ఇవ్వాలని రాజకీయ వేధింపులు ఆపాలని, అక్టోబర్ నెల వేతనంతో కూడిన మాస్టర్ వేసి వేతనాలు ఇవ్వాలని కోరారు. లేనిపక్షంలో కార్మికులు అందరూ కలిసి ఐక్య పోరాటాలకి సన్నద్ధం అవుతారన్నారు. ఈ కార్యక్రమంలో కార్మికులు కె.ఆదినారాయణ, శ్రీనివాసరెడ్డి, సిహెచ్ వెంకటేశ్వర్లు, నవీన్,గోపి మనోహర్, వెంకట్రావు, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# అయ్యప్ప స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు



**(షణ్ముఖ వెలుగు, మాచర్ల టౌన్, నవంబర్ 2)**

మాచర్ల పట్టణంలోని శ్రీశైలం రహదారిలో గల శ్రీ హరిహరసుత అయ్యప్ప స్వామి దేవాలయంలో శనివారం మాచర్ల ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయానికి చేరుకున్న ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డికి ఆలయ కమిటీ సభ్యులు ఘనస్వాగతం పలికారు. ప్రత్యేక పూజలు అనంతరం ఆలయ అర్చకులు వేద ఆశీర్వచనాలు అందజేశారు. ఆలయ కమిటీ సభ్యులు ఆలయ మర్యాదలతో సత్కరించారు. కార్తీక మాసం సందర్భంగా ఆలయంలో నిర్వహించే పూజాధి కార్యక్రమాలు సేవా కార్యక్రమాల గురించి ఎమ్మెల్యే జూలకంటికి ఆలయ కమిటీ సభ్యులు వివరించారు.

# దళిత సంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో ఆదర్శ వివాహం

## ఒక్కటైన ప్రేమజంట

**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, నవంబర్ 2)**

దళిత సంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో ప్రేమ జంట ఒకటయ్యారు. నగరంలోని దళిత సంఘాల కార్యాలయంలో బాపట్ల జిల్లా కడవ కుదురుకు చెందిన సురేష్ అనే ఎస్సీ యువకుడు, రాజు మాత అనే ఓసి యువతి ఇద్దరూ ఒకరికొకరు ఇష్టపడ్డారని వారి ఇంటిలో తల్లిదండ్రులు అంగీకరించని కారణంగా ఆదర్శ వివాహం జరిపించడం జరిగిందని దళిత సంఘాల నాయకులు చప్పిడి రవిశంకర్ అన్నారు. పాస్టర్తిమోతి, పాస్టర్ కే ఏసుదాసు సమక్షంలో వివాహం జరిపించారు. నూతన వధూవరులు ఒకరు ఒకరు ఇష్టపడి కులాంతర వివాహం చేసుకోవడం జరిగిందని మాకు రక్షణ కల్పించాలని కోరారు. ఈ వివాహ కార్యక్రమంలో దళిత సంఘాల ఐక్యవేదిక జాతీయ అధ్యక్షులు చప్పుడు వెంగళరావు, చిట్టి మాల సంపత్ కుమార్, పెద్దలు పాల్గొన్నారు.



# ఘనంగా ఆర్వీఎస్ కళ్యాణ మండపం ప్రారంభం

## హాజరైన పట్టణ ప్రముఖులు, ప్రజలు





(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, నవంబర్ 2)

నెల్లూరు పట్టణంలోని పడారుపల్లి సెంటర్ వద్ద ఆర్వీఎస్ కళ్యాణ మండపం శనివారం ప్రారంభోత్సవం జరిగింది. ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ తమ సొంత కళ్యాణ మండపంలో అన్ని వసతులతో ఏర్పాట్లు ఉన్నాయని తెలిపారు. నూతనంగా ఏర్పాటు చేసిన ఈ కళ్యాణ మండపంలో ప్రతి ఒక్కరు కళ్యానం చేసుకునేందుకు అన్ని వసతులతో కూడిన రూముల సదుపాయం ఉందని వారు పేర్కొన్నారు. ఈ పడారుపల్లి సెంటర్ వద్ద ఇప్పటివరకు ఎంత మాత్రపు కళ్యాణ మండపం ఎక్కడా లేదని, తాము అన్ని వసతులతో ఈ కళ్యాణ మండపం ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ప్రజల అనుకున్న విధంగా తక్కువ రేట్లతోనే ఈ కళ్యాణ మండపం అద్దెకు ఇవ్వడం జరుగుతుందని వారు పేర్కొన్నారు. కనుక పట్టణ ప్రజలందరూ ఈ కళ్యాణ మండపాన్ని అద్దెకు ఉపయో గించుకొని వారి కార్యక్రమాలను చేసుకోవాల్సిందిగా వారు విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా నిర్వాహకులు శ్రీ వెంకటేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవం నిర్వహించారు. అనంతరం వచ్చిన అతిథులకు భోజన సౌకర్యం కల్పించారు. ఈ కార్యక్రమంలో పట్టణంలోని వందలాదిమంది ప్రజలు హాజరయ్యారు. కార్యక్రమంలో పట్టణ కార్పొరేటర్ బొబ్బల శ్రీనివాస యాదవ్ తో పాటు పలువురు కార్పొరేటర్లు ప్రజలు హాజరయ్యారు. నేషనల్ హైవేకు దగ్గరగా ఈ కళ్యాణమండపం నిర్మించడం జరిగింది. ప్రజలందరూ ఈ సౌకర్యవంతమైన కళ్యాణ మండపాన్ని ప్రజలు వినియోగించుకోవాలని మండప యాజమాన్యం కోరుతున్నారు.



# గుంతలు లేని రోడ్లే లక్ష్యం

(షణ్ముఖ వెలుగు, మార్కాపురం ఇన్‌ఛార్జి, నవంబర్ 2)

గుంతలు లేని రోడ్లుగా తీర్చిదిద్దేందుకు మార్కాపురం నియోజకవర్గంలో నాయకులు శ్రీకారం చుట్టారు. తర్లుపాడు మండలం గానుగపెంట నుంచి గజ్జలకొండ వరకు రోడ్లపై ఉన్న గుంతలను పూడ్చే కార్యక్రమాన్ని టీడీపీ నాయకులు కందుల రామిరెడ్డి, ఆర్‌అండ్‌బీ అధికారులతో కలిసి శనివారం ప్రారంభించారు. మార్కాపురం నియోజకవర్గంలో 162 కిలో మీటర్ల రోడ్ల మరమ్మతులకు 152 లక్షలు మంజూరైన అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ నాలికొండయ్య యాదవ్, మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ శ్రీనివాస్ యాదవ్, టిడిపి సీనియర్ నాయకులు వెంకటరెడ్డి, టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.






# బెల్ట్ షాపులపై మెరుపు దాడి

## 21 మందు బాటిళ్లు స్వాధీనం చేసుకున్న దోర్నాల ఎస్ఐ వి మహేష్

(షణ్ముఖ వెలుగు, పెద్ద దోర్నాల, నవంబర్ 2)

మండల పరిధిలోని పెద్ద బొమ్మలాపురం గ్రామంలో బెల్ట్ షాప్ నిర్వహిస్తున్నట్లు సమాచారం అందుకున్న పెద్ద దోర్నాల వి మహేష్ తన సిబ్బందితో కలిసి బెల్ట్ షాప్ పై దాడి చేసి తిరుపతమ్మ అనే మహిళ వద్ద నుండి 21 మందు బాటిల్స్ ను స్వాధీనం చేసుకొని మద్యం బెల్ట్ షాపును సీజ్ చేశారు. తిరుపతమ్మ మీద కేసు నమోదు చేసినట్లు పెద్ద దోర్నాల ఎస్సై వి.మహేష్ ఒక ప్రకటనలో తెలియజేశారు. ఎస్ఐ వి మహేష్ మాట్లాడుతూ బెల్ట్ షాపులు నిర్వహించిన అక్రమంగా మద్యం నిలువ కలిగి ఉన్న చట్టపరమైన చర్యలు తీసుకోవటం జరుగుతుందన్నారు. ఈ దాడుల్లో పెద్ద దోర్నాల పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదంలో గాయపడిన యువకుడు మృతి



(షణ్ముఖ వెలుగు, వరదయ్యపాలెం, నవంబర్ 2)

వరదయ్యపాలెం పంచాయితీ గోవర్ధనపురం గ్రామానికి చెందిన సుదేవ్ (22) అతని స్నేహితులు మూడు రోజుల క్రితం నాయుడుపేటకి వెళ్లి వస్తుండగా గుర్తు తెలియని వాహనం ఢీ కొనడంతో సుదేవ్‌కి తీవ్ర గాయలతో తిరుపతి స్విమ్స్ హాస్పిటల్‌లో చికిత్స పొందుతూ శుక్రవారం అర్ధరాత్రి మృతి చెందారు. బస్టాండ్ లొ హమాలీ గా పని చేస్తూ జీవనం సాగిస్తున్న మృతుడి తండ్రి ప్రమాదంలొ గాయపడి హాస్పిటల్ లొ చికిత్స నిమిత్తం అప్పు చేసి 5 లక్షల వరకు ఖర్చు పెట్టినప్పటికి కొడుకు దక్కక పోవడంతో కన్నీరు మున్నీరుగా రోదిస్తున్న తల్లితండ్రులను చూసి పలువురిని కలిచివేసింది. గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి. కూలి నాలి చేసుకునే మృతుడి కుటుంబాన్ని కూటమి ప్రభుత్వ పెద్దలు చొరవ తీసుకుని ఆదుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

# జంగంగుంట్ల సమీపంలో ఘోర రోడ్డు ప్రమాదం

## కారు, బైకు ఢీ - ఒకరు మృతి

(షణ్ముఖ వెలుగు, కంభం, నవంబర్ 2)

మండలంలోని జంగంగుంట్ల సమీపంలో వేగంగా వెళుతూ కారు- బైకు ఢీకొని బైకుపై వెళుతున్న వ్యక్తి మృతి చెందారు. ఎస్ఐ నరసింహారావు తెలిపిన వివరాల మేరకు మండలంలోని కందులాపురం గ్రామానికి చెందిన చేగిరెడ్డి ఈశ్వరరెడ్డి (65)ద్విచక్ర వాహనంపై కంభం వస్తుండగా కంభం నుండి మార్కాపురం వెళ్తున్న కారు వేగంగా వచ్చి ద్విచక్ర వాహనాన్ని ఢీ కొనడంతో ద్విచక్ర వాహనదారుడు ఈశ్వరరెడ్డికి తీవ్రగాయాలు కాగా వెంటనే అంబులెన్సు ద్వారా కంభం ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకొని వెళ్లగా అక్కడి నుండి మెరుగైన వైద్యం కోసం ఒంగోలుకి తరలిస్తుండగా మార్గమధ్యంలో ఈశ్వరరెడ్డి మరణించినట్లు తెలిపారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్ఐ తెలిపారు.



# గత వైసీపీ ప్రభుత్వంలో రోడ్లన్నీ గుంతలమయం

## రోడ్లపై వెళ్లాలంటే ప్రజలు నరకం చూసేవారు



(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, నవంబర్ 2)

నెల్లూరు రూరల్ నియోజకవర్గ పరిధిలోని శ్రీ రాజరాజేశ్వరి అమ్మవారి దేవస్థానం వద్ద గుంతల రహిత ఆంధ్రప్రదేశ్ కార్యక్రమంలో శనివారం రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి, జిల్లా కలెక్టర్ ఆనంద్, టీడీపీ నాయకులు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి పాల్గొన్నారు. గత వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వంలో అభివృద్ధి కార్యక్రమాలకు నిధులు లేక ఎక్కడికక్కడ రోడ్లన్నీ గుంతలమయమయ్యాయని రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి తెలిపారు. సంక్రాంతి నాటికి రోడ్లమీద గుంతలు లేకుండా పూర్తి చేయించే బాధ్యతని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశాలమేరకు నెల్లూరు రూరల్‌లో నేను బాధ్యత తీసుకుంటామని రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి తెలిపారు. గత వై.ఎస్.ఆర్. కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వంలో రోడ్లన్నీ గుంతలమయం అయ్యాయి. రోడ్లపై వెళ్లాలంటే ప్రజలు నరకం చూసేవారని రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి అన్నారు. కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి దొడ్డపనేని రాజా నాయుడు, స్థానిక కార్పొరేటర్ చెక్క అహల్య, టీడీపీ నాయకులు చెక్క సాయి సునీల్, తోట దామోదర్, దొరబాబు, శాంతి నాయుడు, ముని శేఖర్ నాయుడు, ఆకుల రాజేష్, వెంకటేశ్వర్లు నాయుడు, బాలకృష్ణ, పుష్పరాజు, కే.ఆర్. నాయర్, కుమార్, రఘు రామ్, లక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.



On behalf of PRINTER, PUBLISHER OWNED BY OBULASETTY RADHAKRISHNA DASS AND PRINTED AT HARI PRINTERS AND PUBLICATIONS, FLOT 51, NEAR B.V.SUBBAIAH SCHOOL ROAD, PERNAMITTA, SANTANUTALAPADU (MANDAL), PRAKASAM/ONGOLE (Dt), ANDHRA PRADESH, PIN : 523225. Mobile : 9494177939, RNI : APTEL/2023/89152, e-mail : rkreport9@gmail.com. E-Paper : shanmukhavelugu.com